ఆగస్టు- 2018 రూ.15/-
THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

స్వాతంత్ర్య దినోత్సవ
యుటిఎఫ్ & ఎస్‌టిఎఫ్ఐ
ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు




## నాటి క్విట్ ఇండియా! నేటి క్విట్ సిపిఎస్!
## ఈ పోరు యాత్ర కావాలి జైత్ర యాత్ర




ఫ్యాప్టో రాష్ట్ర ధర్నా

మున్సిపల్ టీచర్ల బదిలీల గురించి ఇన్‌చార్జ్ ముఖ్యకార్యదర్శితో ప్రాతినిధ్యం




మున్సిపల్ టీచర్ల అంతరజిల్లా బదిలీలపై ప్రాతినిధ్యం



పిడిఎఫ్ ఎమ్మెల్సీ & యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మున్సిపల్ సమస్యలపై ప్రభుత్వ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి కరికాలవలవన్‌కు ప్రాతినిధ్యం



రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం



ఆదిత్యనాథ్ దాస్‌తో ఎమ్మెల్సీలు & ఫ్యాప్టో రాష్ట్ర నాయకుల చర్చలు




క్విట్ సిపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ




ఎస్‌టిఎఫ్ఐ సెంట్రల్ ఎగ్జిటివ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు



ఆదిత్యనాథ్ దాస్‌తో ఫ్యాప్టో రాష్ట్ర నాయకుల చర్చలు



యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**ఆగష్టు - 2018**

సంపుటి-44 సంచిక : 08



## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**

ప్రధాన సంపాదకులు

**షేక్ సాబ్జీ** సంపాదకవర్గ సభ్యులు

**పి.బాబురెడ్డి** సంపాదకవర్గ సభ్యులు

**సిహెచ్.శ్రీహరి** సంపాదకవర్గ సభ్యులు

**కె.నాగమల్లేశ్వరరావు** సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


జాతీయం-అంతర్జాతీయం - 04

డిటెన్షన్ విధానం తిరోగమన చర్య - 05

అమానవీయ గుంపు హత్యలు... - 06

ఇ-సేవా పుస్తకం - 07

రాతలో తప్పుల భయం - 09

నిర్బంధాల మధ్య ఫ్యాప్టో ధర్నా - 10

ముఖ్యమైన ప్రాతినిధ్యాలు - 11

క్విట్ సిపిఎస్ జాతాలు - 12

రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులు - 15

ప్రశ్నోత్తరాలు - 19

జిల్లా కార్యవర్గ సమావేశాలు - 22

సదస్సులు - సమావేశాలు - 24

సమస్యలపై ప్రాతినిధ్యాలు - 26

సన్నాహక సమావేశాలు - 28

ప్రభుత్వ ఉత్తర్వులు - 34



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank online**

A/c No.**346402010025027**

IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**

యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 9494112533

: 0866-2973763

Website : **www.aputf.org.**

E-mail : **ikyopadhyaya1975@gmail.com**


# స్వాతంత్ర్య ఫలాలు ఎవరికి చెందాలి?

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు అయింది. వలస పాలకుల నుండి విముక్తి కోసం జరిగిన పోరాటాలు స్ఫూర్తిదాయకం. స్వాతంత్ర్యం అనంతరం ఇప్పటివరకు దేశం అనేక సవాళ్ళను ఎదుర్కొంది. పాలకుల విధానాలలో వైవిధ్యం దేశాభివృద్ధి చిత్రపటంలో స్పష్టంగా కనిపిస్తుంది. తొలినాళ్ళలో ప్రభుత్వాలు, పాలకులు కొంతమేరకైనా స్వావలంబన, సాధికారికత వైపు అడుగులు వేశారు. ప్రభుత్వ రంగాన్ని పటిష్టం చేయడానికి కృషి చేశారు. ఆ క్రమంలోనే బ్యాంకుల, ఇన్సూరెన్స్ కంపెనీల జాతీయకరణ, ప్రభుత్వ రంగంలో కర్మాగారాలు, విశ్వ విద్యాలయాలు రావటం మనం గమనించదగిన అంశాలు.

1990 దశకం నుండి ప్రభుత్వ విధానాలలో పూర్తిగా తిరోగమన దిశ ప్రారంభం అయింది. సరళీకృత ఆర్థిక విధానాలు, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ భజన ప్రారంభం అయింది. సంపద మొత్తం కేంద్రీకృతమయింది. ధనవంతులు మరింత ధన వంతులుగా, బడుగు వర్గాల వారు మరింత బలహీనులుగా మారిపోయారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ప్రారంభం అయింది. సామ్రాజ్యవాద దేశాల జోక్యం పెరిగి పోయింది. పెట్టుబడిదారులలో దోపిడీ వ్యవస్థీకృతమయింది. బడా పారిశ్రామికవేత్తలే రాజకీయ నేతలుగా అవతారమెత్తే దశ ఊపందుకుంది.

ఇటువంటి పరిస్థితులలోకూడా 2004-2009 మధ్యకాలంలో పార్లమెంటులో వచ్చిన కొన్ని చట్టాలు ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం వంటివి చీకటిలో చిరు దివ్వెలు వంటివే. ఈ కాలంలో వామపక్ష ఎంపిల మద్దతు ఉన్న ప్రభుత్వాలు అధికారంలో ఉండటమే కారణం. తదనంతర పరిస్థితులలో పార్లమెంట్‌లో వామపక్షాల బలం తగ్గిపోవడంతో నూతన పెన్షన్ విధానానికి సంబంధించిన పిఎఫ్ఆర్‌డిఏ వంటి తిరోగమనచట్టాలు ఆమోదం పొందడం పాలకుల విధానాలకు అద్దంపడుతుంది.

2014 నుండి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిన పరిస్థితి కనపడుతోంది. లౌకిక విధానాన్ని తుంగలో తొక్కి మతోన్మాద ధోరణలను రెచ్చగొట్టే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది. సామ్రాజ్యవాద దేశాలతో, వాటి మిత్ర దేశాలతో అంటకాగడం వంటివి జరుగుతున్నాయి.

ఆడ పిల్లలపై అఘాయిత్యాలు, ప్రశ్నించేవారిని అంతమొందించడం, పాలకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులే దోషులకు నిస్సిగ్గుగా అండగా నిలబడటం విచారించదగిన విషయం. విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ 5,8 తరగతులలో డిటెన్షన్ పద్ధతిని ప్రవేశపెడుతూ ప్రభుత్వం లోక్‌సభలో బిల్లు ఆమోదింపచేయడం ఖచ్చితంగా బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేయడమే. తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కుప్ప కూల్చే ప్రయత్నం కనపడుతోంది.

పెట్రో ధరలపై నియంత్రణ లేకపోవడం, జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దు వంటివి సామాన్య ప్రజానీకం నడ్డివిరిచే అంశాలే. కార్పొరేట్ శక్తులే ప్రభుత్వానికి ప్రీతిపాత్రమైన వారు, బడుగు బలహీన వర్గాలవారు శత్రువులుగా పరిగణిస్తున్న వైనం కనపడుతోంది. నినాదాలు మాత్రమే స్వదేశం విధానాలు మాత్రం విదేశం అన్న చందాన పరిపాలన కొనసాగుతోంది. తినే ఆహారాన్ని సైతం మత చాందసవాద ప్రచారానికి అనుకులంగా మార్చుకోవడం, తమకు వంతపాడేవారు దేశ భక్తులు, నిలదీసే వారు దేశద్రోహులుగా చిత్రీకరించడం జరుగుతోంది.

విజయమాల్య, నీరవ్‌మోది, జయ్‌షావంటి వారిపై ఎన్ని ఆరోపణలు వచ్చినా కాపాడే ప్రయత్నం చేయడం, రాఫెల్ కుంభకోణాలవంటి వాటిని కప్పిపుచ్చుకోవడం చూస్తుంటే చెప్పేవి శ్రీరంగనీతులు అన్న సామెతగా ఉంది కేంద్ర పాలకుల వైఖరి.

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో చట్టసభ సభ్యులుగా, ప్రజాప్రతినిధులుగా ఎక్కువమంది ప్రజా ఉద్యమాల నుండి వచ్చినవారు, నిజాయితీపరులూ ఉండేవారు. ప్రజాసేవే గీటురాయిగా ఉండేది. కాని నేటి చట్ట సభలలోని ప్రతినిధులు ఎక్కువమంది శతకోటీశ్వరులు ఉండటం గమనిస్తుంటే ప్రజాప్రతినిధులుగా ఎన్నికకావడానికి డబ్బే ప్రధానంగా కనిపిస్తుంది. కార్పొరేట్లు, బడా పారిశ్రామిక వేత్తలు, శత కోటీశ్వర్లు కొలువుదీరిన చట్టసభలు సామాన్య ప్రజానీకానికి అనుకూలంగా ఉండే చట్టాలను తీసుకువస్తాయని ఆశించడం అత్యాసే అవుతుందేమో!

త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు దక్కాల్సింది సామాన్య ప్రజలకా? బడా బాబులకా? అనేది ఆలోచించాల్సింది ప్రజలే. ఆ విధంగా ఆలోచించి ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటే స్వాతంత్ర ఫలాలు దక్కాల్సినవారికే దక్కుతాయి. ☯

# జాతీయం అంతర్జాతీయం

### ఆంగ్ల మాధ్యమంతో విద్యార్థుల సంఖ్య పెరగదు!
### ఇండియా స్పెండ్ సర్వే రిపోర్టు

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడితే విద్యార్థులంతా పోలోమని చేరిపోతారనేది తప్పని ఇండియా స్పెండ్ సర్వే తెలిపింది. ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి ప్రభుత్వం చేతులు దులుపు కొన్నంత మాత్రాన ప్రభుత్వ స్కూళ్ళలో విద్యార్థులు పెరగరని, మౌలిక వసతులు కల్పించడం, విద్యార్థులకు సరిపడ టీచర్లను నియమిం చడం కీలక అంశమని సర్వే నిగ్గు తేల్చింది. విద్యాభ్యాసానికి మెరుగైన వాతావరణం ఉన్నందునే తాము ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయించాల్సి వస్తోందని 60శాతం మంది గ్రామీణ విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సంతృప్తికరంగా లేదని 22 శాతంమంది అభిప్రాయ పడ్డారు. కేవలం ఇంగ్లీషు మీడియంలో చదవాలనే చేరమనే వారి సంఖ్య 11 శాతం మాత్రమేనని సర్వే తేల్చింది.

ఈ ఫలితాలు ఏంచెపుతున్నాయి? ప్రజల ఆకాంక్షాలకను గుణంగా ప్రభుత్వ పాఠశాల వసతులు మారాలని చెపుతున్నాయి. ఆ వైపున ఆలోచించకుండా ఏవో ఉత్తుత్తి ట్రైనింగ్‌లు, ఇంగ్లీషు మీడియంలు ఇచ్చినంతనే మార్పు వస్తుందా? ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు ఏర్పాటు చేయడం మొదలు పెట్టింది. దీంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఇదేకదా దారి! ఈ దారి కేరళ, ఇంకా ముందుకెళ్ళి చైనీస్ తైపి, ఫిన్‌లాండ్ పాఠశాలల లాంటి పాఠశాలు నిర్మించడానికి చేరాలి?

### ఉన్నత విద్యా కమీషన్ బిల్లును వ్యతిరేకించండి!

యుజిసిని రద్దుచేసి దాని స్థానంలో కేంద్రం ప్రతిపాదిస్తున్న ఉన్నత విద్యా కమీషన్ బిల్లు ఉన్నత విద్యకు పెనుముప్పు కల్గించబోతోంది. 850 యూనివర్శిటీలతో ప్రపంచంలో అత్యధిక డిగ్రీలు ప్రదానంచేసే దేశం మనది. అందులో 384 యూనివర్శిటీలను ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తూ వుండేవి. ఈ బిల్లుతో మొత్తం యూనివర్శిటీలు కేంద్రం చేతుల్లోకి వెళతాయి. విద్యారంగంలో ఉన్న ఫెడరల్ వ్యవస్థపై దాడిగా దీన్ని అర్థం చేసుకోవచ్చు.

ఈ బిల్లు ప్రతిపాదిస్తున్న స్వయంప్రతిపత్తి అనే మాటకు అర్థం విద్యా సంస్థలు తమ స్వంత వనరులతో నడపాలని, ప్రభుత్వ సాయంపై ఆధారపడకూడదని. అంటే ప్రభుత్వం ఉన్నత విద్యా బాధ్యతను వదలించుకోబోతోందన్నమాట. 1956 యుజిసి చట్టంలో కూడా స్వయంప్రతిపత్తి ఉంది. ఆ స్వయం ప్రతిపత్తి నిధులందించే ప్రభుత్వానికి, విద్యాసంస్థలను వారధిగా ప్రముఖ విద్యావేత్తలు నడుచుకోవడానికి రాజకీయ జోక్యం లేకుండా వుండేందుకు ఉద్దేశించింది.

ఈ బిల్లులో రిజర్వేషన్లు ఊసులేకపోవడం, విద్యాసంస్థల మూసివేత కమీషన్‌కు కట్టబెట్టడం, మేధో వికాసాన్ని దెబ్బతీసే నియంత్రణ తదితరాలు ప్రమాద సంకేతాలు. ఈ బిల్లును వ్యతిరేకి స్తామని, జాతీయ స్థాయిలో దీనికై ఒక ఉమ్మడి వేదిక ఏర్పాటు చేస్తామని సీతారాం ఏచూరి ప్రకటించారు.



**సిహెచ్. శ్రీహరి**
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

### మరో రచయితపై హిందూత్వ దాడి

తమిళ రచయిత పెరుమాళి మురుగన్ నవల అర్థనారీపై జరిగిన దాడి తరహాలో కేరళలో మీషా నవల దారావాహిక పై కూడా హిందూత్వ బెదిరింపులు మొదలై నాయి. 50 ఏళ్ళ క్రిందటి సామాజిక జీవితంపై మాతృభూమి వారపత్రికలో సీరియల్‌గా వస్తూ వున్న మీషా నవలపై సోషల్ మీడియా వేదికగా బెదిరింపులు, ఆందోళనలను జరగడంతో రచయిత హరీష్ మిగిలిన భాగాలను ప్రచురించకూడదని నిర్ణయించుకున్నాడు. మాతృభూమి సహాయ ఎడిటర్ “ఇది కేరళ చరిత్రలో చీకటి రోజని, మరిన్ని చీకటి రోజులు చూడాల్సి వస్తుందేమో” అని ఆందోళన వ్యక్తం చేశారు.

### ప్రపంచ జనాభా @ 760కోట్లు!

ప్రపంచ జనాభా 760 కోట్లకు చేరుకొంటోంది. గత సంవత్సరం ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభా 980 కోట్లమంది ఈ భూమ్మీద జన్మిస్తున్నారు. అయితే 2050 నాటికి పెరిగే జనాభాలో సగంమంది తొమ్మిది దేశాల భారత్, పాకిస్తాన్, నైజీరియా, కాంగో, ఇథియోపియా, టాంజానియా, అమెరికా, ఉగాండా, ఇండోనేషియా నుండి రాబోతున్నారు. 2010 నుండి 2015 మధ్య చూస్తే 83 దేశాలలో జననాల రేటు బాగా తగ్గింది. మరో ప్రక్క 60 సంవత్సరములు పైబడిన వృద్ధుల సంఖ్య నేడు 96 కోట్లు వుండగా, 2050 నాటికి 200 కోట్లకు, 2100 నాటికి 300 కోట్లకు చేరుకోనున్నారు.

### సాపేక్ష సిద్ధాంతం మళ్ళీ ఋజువైంది!

ఐన్‌స్టీన్ 100 యేళ్ళక్రితం వేసిన అంచనాలు, తయారు చేసిన సాపేక్ష సిద్ధాంతం భూమి మీద, సౌర కుటుంబంలో నిజమని గతంలో ఋజువైంది. మన పాలపుంతలోని ఎస్-2 అనే నక్షత్రాన్ని 26 యేళ్ళుగా పరిశీలిస్తుండగా అది సగట్టారియస్ అనే బ్లాక్ హోల్ సమీపంలో వచ్చేసరికి నక్షత్ర గమనంలో వచ్చిన మార్పు సాపేక్ష సిద్ధాంతాన్ని నిరూపిస్తున్నదని పరిశోధకుల బృందం వెల్లడించింది. భారీ ప్రమాణాలు గల అంతరిక్ష వస్తువుకు దగ్గరగా వచ్చినప్పుడు గురుత్వాకర్షణ శక్తికి కాంతి వంగుతుంది. దీన్నే “గ్రావిటేషనల్ రెడ్‌షిఫ్ట్” అంటారు. దీన్ని న్యూటన్ సిద్ధాంతం వివరించలేదు. మన సూర్యుని కంటే 40 లక్షల రెట్ల పెద్దదైన సగట్టారియస్ బ్లాక్ హోల్ పాలపుంత మధ్యభాగంలో వుంది. మనకు 26,000 కాంతి సంవత్సరాల దూరంలో వుంది. బ్లాక్ హోల్ దగ్గర ఐన్‌స్టీన్ సిద్ధాంతాన్ని పరిశీలించడం ఇదే ప్రథమం. ☯

# డిటెన్షన్ విధానం తిరోగమన చర్య



కె.ఎస్.లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు

మానవాళి పురోగతికి దోహదపడే చదువు సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండటంతోపాటు, అందరికి నాణ్యమైన విద్యను అందించాలి. ప్రత్యేకించి అణచివేతకు గురైనవర్గాలు విద్యకు దూరం కాకుండా చూడాలి. కేంద్ర మానవ వనరులశాఖ ఇటీవల తిరిగి డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని నిర్ణయించడం ఖచ్చితంగా తిరోగమన చర్యే. కేంద్ర మానవ వనరుల శాఖ జాతీయ విద్యాహక్కు చట్టం -2009కి సవరణ కోరుతూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టినది. ఈ బిల్లులో ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడో 50ఏళ్లనాడు వదిలేసిన డిటెన్షన్ విధానాన్ని తిరిగి దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలని ప్రతిపాదిం చారు. ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదంపొంది ప్రస్తుతం రాజ్యసభ ఆమోదం కోసం ఎదురు చూస్తున్నది. కేంద్ర ప్రభుత్వం నియమించిన గీతా బుక్కల్ కమిటీ సుదీర్ఘ అధ్యయనం అనంతరం 'విద్యా ప్రమాణాలు' దిగజారటానికి 'నాన్ డిటెన్షన్ విధానం' కారణమని తేల్చిచెప్పినది. తల్లి, తండ్రులతో చర్చించి 5,8 తరగతులలో డిటెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేసినది.

**జాతీయ విద్యాహక్కు చట్టం–2009 :**


బిల్లు ద్వారా జాతీయ విద్యాహక్కు చట్టంలోని సెక్షన్-16 సవరించాలని కేంద్రం ప్రతిపాదించినది. చట్టంలోని సెక్షన్-16 ప్రకారం ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులు నిరాటంకంగా విద్యను అభ్యసించాలి. పరీక్షల్లో ఉత్తీర్ణులుకాలేదని వారిని పై తరగతులకు వెళ్లకుండా నిలిపివేయరాదు. ఈ నిబంధనలు సదుద్దేశంతో చట్టంలో పొందుపరిచారు. ఎదిగేవయసులో పరీక్షలకు సంబంధించి విద్యార్థులపై అనవసరమైన ఒత్తిడి, భయం, ఆందోళన ఉండరాదన్నది దీని లక్ష్యం. తద్వారా 'డ్రాప్‌అవుట్స్' (మధ్యలో బడిమానేయడం) శాతాన్ని తగ్గించడం మరో లక్ష్యం. 'నో డిటెన్షన్' విధానంలో నాణ్యతా ప్రమాణాలు కాపాడేందుకు నిరంతర, సమగ్ర మూల్యాంకనం పద్ధతిని ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం విద్యార్థుల ప్రతిభను నిరంతరం మూల్యాంకనం చేసి, ఎప్పటికప్పుడు వారికి తగిన సూచనలు, సలహాలతో ప్రత్యేక బోధన చేయాలి. సెక్షన్-16కు చేస్తున్న సవరణల ప్రకారం ప్రతి విద్యా సంవత్సరంలో 5,8 తరగతులకు సార్వత్రిక పరీక్షలు ఉంటాయి. ఈ తరగతుల్లో తప్పిన విద్యార్థులకు రెండు నెలల్లో మళ్లీ పరీక్షరాసే అవకాశం కల్పిస్తారు. ఈ నిర్ణయం అమలు చేసే అధికారం ఈ బిల్లు ప్రకారం రాష్ట్రాలకు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గోవాలు 'నో డిటెన్షన్ విధానం' కొనసాగించాలని కోరాయి.

**డిటెన్షన్ విధానం – నష్టాలు :**

మారుమూల, వెనకబడిన, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులలేమి వలన 'డిటెన్షన్ విధానం' విద్యార్థుల పాలిట శాపమౌతున్నది. ఫలితంగా వారు మధ్యలోనే విద్యకు దూరమౌతున్నారు. ముఖ్యంగా బాలికలు, దళిత, గిరిజన విద్యార్థులు డిటెన్షన్ వలన బడి మధ్యలో మానివేస్తున్నారు. కామన్ పరీక్షల వలన విద్యార్థులపై పెట్టే మానిసక ఒత్తిడి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పరీక్షల ఒత్తిడి అనేక సందర్భాలలో విద్యార్థుల ఆత్మహత్యలకు దారితీస్తున్నది. పడిపోతున్న విద్యా ప్రమాణాలకు 'నో డిటెన్షన్' విధానమే కారణంకాదు. ఉపాధ్యాయులకు సరైన శిక్షణ, ఉపాధ్యాయులపై బోధనేతర పని భారం, పాఠశాలల్లో మౌలిక వసతులు, కనీస సౌకర్యాలు లేకపోవటం మొదలైనవన్నీ కారణాలే. కనీస సౌకర్యాలు లేని పాఠశాలలు వేలసంఖ్యలో ఉన్నాయని 'భారతదేశ ప్రాథమిక విద్య' నివేదిక వెల్లడిచేస్తున్నది.

**ఆంధ్రప్రదేశ్‌లో నాన్–డిటెన్షన్ విధానం :**

1970వ దశకంలో ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత తక్కువగా వుండి, ప్రాథమిక స్థాయిలోనే బడిమానివేసే వారి సంఖ్య (డ్రాపౌట్స్) చాలా ఎక్కువగా ఉండేది. 1971లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాన్–డిటెన్షన్ విధానం ప్రవేశ పెట్టారు. 7వ తరగతికి కామన్ పరీక్షలు, 10వ తరగతికి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేవారు. 7వ తరగతి పరీక్షలు పాస్ గ్యారెంటీ పథకాల ద్వారా ఫార్స్‌గా మారటంతో పాఠశాల విద్యాశాఖ 2008 సంవత్సరంలో 7వ తరగతి కామన్ పరీక్షలను రద్దు చేశారు. 2010లో చేసిన జాతీయ విద్యాహక్కు చట్టం సెక్షన్-16లో బడిలో చేరిన బాలలను ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు ఏ తరగతిలోనైనా మళ్లీ కొనసాగించరాదు. బడి నుండి తీసివేయరాదు. అని చెప్పినది. నాన్ డిటెన్షన్ విధానం వలన బలహీన వర్గాల పిల్లలు పాఠశాలలకు రావటం పెరగటమేకాక, బాలికలలో సైతం అక్షరాస్యత పెరిగినది. తల్లి, తండ్రులు తమ పిల్లలను బడి మాన్పించి ఇతర పనులలో పెట్టకుండా ఉండేందుకు ఈ విధానం కొంతమేరకు ఉపయోగపడినది. అయితే పేద ప్రజల ఆర్థిక, సామాజిక స్థితి గతుల వలన 'డ్రాపౌట్స్' విధానం కొనసాగుతూ ఉన్నది.



**ఆంధ్రప్రదేశ్‌లో డ్రాపౌట్స్ – ప్రస్తుత పరిస్థితులు :**

1970, 1980 దశకాలతో పోల్చినప్పుడు పాఠశాల విద్యలో డ్రాపౌట్స్ రేటు తగ్గినప్పటికి, ఇప్పుడు కూడ కొనసాగుతూనే ఉన్నది. 2013-2014 పాఠశాల విద్యాశాఖ గణాంకాల ప్రకారం

(తరువాయి 8వ పేజీలో)

# అమానవీయ గుంపు హత్యలు ఏ ప్రయోజనాల కోసం



కె.నాగమల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

పిల్లల దొంగలు, ఆవుల దొంగలనే పేరుతో కొంతమందిని కొట్టిచంపడం ఇటీవల అందరినీ కలవరపరుస్తున్న విషయం. ఎవరు ఏ రకమైన దొంగతనం చేసినా వారిని శిక్షించడానికి భారతీయ శిక్షాస్మృతి ప్రకారం చట్టాలు ఉన్నాయి. వీటన్నిటినీ కాదని తామే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మూకుమ్మడి దాడిచేసి చంపడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎందు కంటే ఈ హత్యల చరిత్ర మొత్తం చూస్తే పూర్తిగా అసత్యాలు, పుకార్ల మీద మాత్రమే ఆధారపడి ఉండడం పలు అనుమానాలకు దారి దీస్తుంది. ఈ హత్యలు చేస్తున్న వారు కొంతమందిని లక్ష్యంగా పెట్టుకొని, కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. ఈ మూకహత్యలు ఉత్తర భారతదేశంలో మరీ ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా గడిచిన సంవత్సరన్నర కాలంలో దాదాపు 18 వరకు ఈ రకమైన సంఘటనలు జరిగాయి.

**రాక్షస హత్యలకు మచ్చుకు కొన్ని ఉదాహరణలు :**

మూక హత్యలకు పాల్పడే వారిని సుప్రీంకోర్టు గ్రీకు పురాణాల్లోని 'టైఫన్' అనే భయంకర రాక్షసులతో పోల్చి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చేయాల్సిన అవసరాన్ని కళ్ళకు కట్టింది.

మూడు సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్‌లోని దాద్రి అనే చోట గొడ్డుమాంసం నిల్వ చేశాడనే పేరుతో అఖ్‌లాఖ్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపారు. ఉత్తరప్రదేశ్‌లోనే పిల్‌ఖువా ప్రాంతంలో ఖాసిం అనే మాంసం విక్రమదారుణ్ణి చంపేశారు. ఈ రెండు సంఘటనల్లో హత్యకు గురైనవారు ఎంతగా మొత్తుకున్నా తాము మాంసం నిల్వచేయలేదని చూపించినా వారిని వదలలేదు. ఖాసిం అనే వ్యక్తినైతే ఆవులను దొంగిలించడానికి వచ్చాడనే పుకార్లను ప్రచారం చేసి మూక హత్యకు పాల్పడ్డారు. ఇవి కేవలం రెండు ఉదా॥ మాత్రమే. ఇటువంటి ఘటనలు ఎన్నో.

ఒకవైపు ఈ మూకహత్యలు, కొట్టి చంపడంపై తీవ్రంగా ఆందోళనలు జరుగుతున్నా సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొని తీవ్రంగా నిరసించినా మరోవైపు తాజాగా జులై 20న రాజస్థాన్‌లోని ఆల్వార్ జిల్లా రామ్‌గఢ్ ప్రాంతంలో 28 ఏళ్ళ అక్బర్‌ఖాన్ అనే అతన్ని ఆవులను తీసుకుపోతున్నాడనే పేరుతో దాడిచేసి చంపేశారు. ఇక బీదర్ జిల్లాలో జులై 14వ తేదీన పిల్లలను ఎత్తుకెళ్ళేవారు అనే పేరుతో హైదరాబాద్‌కు చెందిన బషీర్ అతని మిత్రులైన మహమ్మద్ ఆజాం తదితరులపై దాడి చేయగా మహమ్మద్ ఆజాం మరణించారు. మిగిలిన వారు చాలా తీవ్రంగా గాయపడిన పరిస్థితి.

ఇప్పటిదాకా మేధావులు, సాహితీ వేత్తలు భిన్నత్వంలో గొప్పతనాన్ని, దాన్ని కొనసాగించ వలసిన అవసరాన్ని నొక్కి చెప్పిన నరేంద్రధబోల్కర్, గోవింద పన్సారే, గౌరీలంకేష్ లాంటి వారిని తమ గళాన్ని వినిపించనివ్వకుండా గొంతుపిసికే శారు. ఆ రకంగా ఎవ్వరూ మాట్లాడ కుండా అత్యవసర పరిస్థితుల నాటికంటే తీవ్రమైన నిర్బంధాన్ని కొనసాగి స్తున్నారు.

**పశ్చాత్తాపం లేని వైఖరి :**

జమ్మూ కాశ్మీర్‌లో చిన్నారి అసిఫాపై అత్యాచారం, హత్యను నిర సించాల్సిన మంత్రులు, ఎమ్మెల్యేలే నిందితులకు రక్షణగా ప్రదర్శన చేయడం సభ్య సమాజాన్ని నివ్వెరపరిచింది. ఇప్పుడు ఈ మూక హత్యల విషయంలో కూడా జార్ఖండ్‌లో మూక హింసకు పాల్పడి అరెస్టయిన నిందితుల ను స్వయంగా కేంద్రమంత్రి జయంత్ సిన్హా సన్మానించడం, బీహార్‌లో మరో కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ జైలుకెళ్ళి మూక హత్యల నిందితులను పరామర్శిం చడం లాంటి సంఘటనలు ప్రభుత్వ వైఖరిని పలు సందేహాలకు తావిచ్చే విధంగా చేస్తున్నాయి.

**తీవ్రంగా స్పందించిన సుప్రీం :**

దేశంలో పెచ్చుమీరుతున్న అసహనం, విభజన మూక హత్యలకు కారణాలుగా అత్యున్నత న్యాయస్థానం గుర్తించి చాలా తీవ్రంగా స్పందించింది. చట్టాలకు దొరకకుండా మూక హత్యల పేరుతో తప్పిం చుకుంటున్న దుండగులను పట్టుకునేందుకే కొత్తచట్టం తీసుకురావాలని పార్లమెంట్‌కు సూచించింది. ప్రైవేట్ సైన్యాల స్వైరవిహారాన్ని ముంద స్తుగా చూసిన సుప్రీం, దేశ వినాశనానికి మార్గం ఏర్పరస్తున్నారని కఠినంగా వ్యాఖ్యానించడం ప్రమాదతీవ్రతను తెలియజేస్తుంది. ఉద్దేశ్య పూర్వకంగా కొందరు ఈ విద్వేషాలను రాజేస్తున్నారనే విమర్శలను కూడా సుప్రీం పరిగణనలోకి తీసుకున్నట్లు వ్యాఖ్యానం ఉంది. వివిధ కులాలు, విశ్వాసాలు, జాతులు, మతాలు, భాషలు కలిగిన ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాల్సిన ఆవశ్యకతను కోర్టు నొక్కి చెప్పింది.

**పరిష్కారం :**

ఈ దేశంలో ప్రధానంగా మైనార్టీగా ఉన్న ముస్లింలు, దళితులే కేంద్రంగా ఈ దాడులు జరుగుతున్నాయి. ఆయా వర్గాల్లో తీవ్రమైన అభద్రతాభావం నెలకొంది. వారిలో భారతరాజ్యాంగం పట్ల, ప్రభుత్వం పట్ల విశ్వాసం కలగాలంటే మూక హత్యలకు పాల్పడిన వారిని శిక్షించడానికి సుప్రీం చెప్పినట్లు కొత్తచట్టం తేవడంతోపాటు, నేరస్థుల పట్ల రాజీలేని ధోరణిని ప్రదర్శించాలి. అన్ని మతాలను ఒకటిగా చూసే లౌకిక, ప్రజాస్వామిక భావజాలాన్ని పెంచడం, దానిని ఆచరించడం చేయాలి.

# ఇ-సేవా పుస్తకం



T.S.L.N.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న సేవాపుస్తకాల స్థానంలో ఇ-సేవాపుస్తకాలు ప్రవేశపెడుతూ ఫండ మెంటల్ రూల్ 74కు సవరణచేస్తూ ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.99 ఆర్థిక; తేది.27.06.2018 విడుదల చేసింది. ఆగస్టు 31లోపు ఇ-సేవాపుస్తకాలలో ఉద్యోగుల వివరాలు అప్‌లోడ్ చేయాలని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది. ఇ-సేవాపుస్తకంలో ఉండే అంశాలను పరిశీలిద్దాం...

ఇ-సేవాపుస్తకంలో నమోదు చేయాల్సిన విషయం 12 భాగాలు గా వర్గీకరించబడింది. పార్ట్-1 వ్యక్తిగత విషయాలు, పార్ట్-2 సర్టిఫికెట్, పార్ట్-3 సర్వీస్ వివరాలు, పార్ట్-4 వేతన వివరాలు, పార్ట్-5 సెలవు వివరాలు, పార్ట్-6 ఎల్‌టిసి వివరాలు, పార్ట్-7 వడ్డీతో కూడిన అడ్వాన్సుల వివరాలు, పార్ట్-8 జిఐఎస్ వివరాలు, పార్ట్-9 సర్వీస్ వెరిఫికేషన్ వివరాలు, పార్ట్-10 డిపార్ట్‌మెంట్ పరీక్షలు, శిక్షణ వివరాలు, పార్ట్-11 ప్రోత్సాహకాలు, దండనల వివరాలు, పార్ట్-12 పెన్షన్ ప్రతిపాదనలు చేర్చబడ్డాయి.

**పార్ట్-1 వ్యక్తిగత వివరాలు :**

వ్యక్తిగత వివరాలలో పేరు, ఎంప్లాయి ఐడి, ఫోటో, ఆధార్ నెంబర్, తల్లి / తండ్రి / స్పౌజ్ పేరు, పుట్టిన తేది, రిటైర్మెంట్ తేది, కుటుంబ సభ్యుల వివరాలు, ఎస్ఎస్‌సి నుండి విద్యార్హతలు, చిరు నామా, హోమ్‌టౌన్, బ్యాంక్, పాన్, ప్రాన్, ఏపిజిఎల్ఐ నెంబర్లు, పుట్టుమచ్చలు, ఎత్తు, ఎడమ బొటనవేలి ముద్ర తదితర వివరాలు పూర్తిచేయవలసి వుంటుంది. రెండవ పెళ్ళి వివరాలు ఉంటే నమోదు చేయాలి. ఇందులో పదవీ విరమణ వివరాలు మార్పు చేయరాని వివరాలుగా వుంటాయి.

**పార్ట్-2 సర్టిఫికెట్స్ :**

రెండు రకాల సర్టిఫికెట్స్ ఉంటాయి. (1) మార్పు చేయరాని సర్టిఫికెట్స్ (2) మార్పు చేయబడిన సర్టిఫికెట్లు మార్పుచేయరాని సర్టిఫికెట్స్‌గా ఫిజికల్ ఫిట్‌నెస్, పోలీస్ వెరిఫికేషన్, రాజ్యాంగ విధేయత, ఉద్యోగ రహస్యాలను కాపాడుతాననే ప్రమాణ పత్రం అప్‌లోడ్ చేయాలి.

మార్పుచేయదగిన సర్టిఫికెట్స్‌గా కుటుంబ సభ్యుల నామినేషన్, పిఎఫ్ / ప్రాన్ నామినేషన్, రిటైర్మెంట్‌కు 12 నెలలముందు డిస్క్రిప్టివ్ రోల్స్, గ్రాట్యుటీ, కమ్యుటేషన్ సర్టిఫికెట్స్ అప్‌లోడ్ చేయాలి. ఉద్యోగంలో చేరేనాటికి ఉన్న స్థిరాస్తుల వివరాలు, తదుపరి సంపాదించిన / అమ్మిన ఆస్తుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.

**పార్ట్-3 సర్వీస్ వివరాలు :**

దీనిలో ఉద్యోగంలో చేరిన వివరాలు, సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్, బదిలీ, ఫారిన్ సర్వీస్, ప్రమోషన్, రికవరీలు, సెలవువేతనం, పెన్షన్ అర్హత సర్వీస్ వివరాలు నమోదు చేయాలి. సంబంధిత ఉత్తర్వులు అప్‌లోడ్ చేయాలి.

**పార్ట్-4 వేతన వివరాలు :**

దీనిలో వార్షిక ఇంక్రిమెంట్లు, ఇంక్రి మెంట్ల నిలుపుదల, దండనల వలన క్రమ బద్ధీకరించబడిన సర్వీస్ వివరాలు, ఇంక్రి మెంట్ల మంజూరు వలన వేతనంలో వచ్చిన మార్పులు, మినహాయింపులు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ / ప్రమోషన్ సందర్భంగా వేతన స్థిరీకరణ, వివిధ పిఆర్‌సిలలో వేతన స్థిరీకరణ, నూతన పింఛను వివరాలు నమోదు చేయాలి. డిడిఓ, కార్యాలయాధిపతి సంతకాలు నమోదు చేయాలి.

**పార్ట్-5 సెలవు వివరాలు :**

సిఎల్, ఆప్షనల్, సంపాదిత సెలవు, అర్ధవేతన సెలవు, మెటర్నీటి సెలవు, చైల్డ్‌కేర్ సెలవు, పితృత్వ సెలవు, జీత నష్టపు సెలవు, స్టడీ లీవు తదితర సెలవు వివరాలు నమోదు చేయాలి. సంబంధిత ఉత్త ర్వులు అప్‌లోడ్ చేయాలి. క్రమబద్ధీకరించబడని సస్పెన్షన్ / డైస్ నాన్ కాలం వివరాలు నమోదు చేయాలి.

**పార్ట్-6 ఎల్.టి.సి. :**

ఎల్.టి.సి. వినియోగించుకున్న వివరాలు నమోదు చేయాలి. సంబంధిత ఉత్తర్వులు అప్‌లోడ్ చేయాలి.

**పార్ట్-7 వడ్డీతో కూడిన అడ్వాన్సులు :**

దీనిలో గృహ, కారు, మోటర్ సైకిల్, కంప్యూటర్, వివాహ, అడ్వాన్సులు పొందిన వివరాలు, తిరిగి చెల్లించిన వివరాలు నమోదు చేయాలి. మంజూరు ఉత్తర్వులు అప్‌లోడ్ చేయాలి. ఋణం పూర్తి అయితే క్లియరెన్స్ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలి.

**పార్ట్-8 జి.ఐ.ఎస్. వివరాలు :**

సర్వీస్‌లో జిఐఎస్ మినహాయింపు వివరాలు నమోదు చేయాలి. ప్రతి సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు నమోదు చేయాలి.

**పార్ట్-9 సర్వీస్ వెరిఫికేషన్ వివరాలు :**

సర్వీస్ వెరిఫికేషన్ వివరాలు, ఆడిట్ రిమార్కులు నమోదు చేయాలి.

**పార్ట్-10 డిపార్ట్‌మెంట్ పరీక్షలు, శిక్షణలు :**

డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాసైన వివరాలు నమోదు చేయాలి. ఉత్త ర్వులు అప్‌లోడ్ చేయాలి. సర్వీసులో పొందిన వివిధ శిక్షణలను నమోదు చేయాలి. ఉత్తర్వులను అప్‌లోడ్ చేయాలి.

**పార్ట్-11 ప్రోత్సాహకాలు - దండనలు**

ఏదైనా అవార్డులు, పురస్కారాలు, ప్రోత్సాహకాలు లభిస్తే నమోదు చేయాలి. ఉత్తర్వులు జత చేయాలి. దండన విధించిన కాలము ఆ దండన కాలానికి మంజూరుచేసిన సెలవు వివరాలు నమోదు చేయాలి. ఉత్తర్వులు జత చేయాలి.

(5వ పేజీ తరువాయి)

## డిటెన్షన్ విధానం తిరోగమన చర్య

ఆంధ్రప్రదేశ్‌లో 1వ తరగతిలో 100 పిల్లలు చేరితే 10వ తరగతి వచ్చేటప్పటికి 26.83% డ్రాపౌట్స్ ఉంటున్నారు. ఈ సంఖ్య దళిత విద్యార్థులలో 34.99% గిరిజన విద్యార్థులలో 60.37% ఉన్నది. 13 జిల్లాల గణాంకాలు పరిశీలిస్తే డ్రాపౌట్స్ రేటు మనకు తెలుస్తుంది.

| | | | |
|---|---|---|---|
| శ్రీకాకుళం | - 15.64% | ప్రకాశం | - 37.79% |
| విజయనగరం | - 34.20% | నెల్లూరు | - 29.40% |
| విశాఖపట్నం | - 19.94% | కడప | - 36.64% |
| తూర్పుగోదావరి | - 17.55% | కర్నూలు | - 45.02% |
| పశ్చిమగోదావరి | - 9.98% | అనంతపురం | - 29.7% |
| కృష్ణా | - 15.42% | చిత్తూరు | - 21.97% |
| గుంటూరు | - 27.82% | | |

పై గణాంకాలు డ్రాపౌట్స్‌రేటు ఇప్పటికి ఎక్కువగానే ఉన్నదని తెలియజేస్తున్నాయి. డిటెన్షన్ విధానం ప్రవేశపెడితే డ్రాపౌట్స్ మరింత పెరిగే అకాశం ఉంది.

**ప్రభుత్వ బడులు మరింత క్షీణించే ప్రమాదం :**

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ప్రభుత్వ బడులలో పిల్లల సంఖ్య బాగా తగ్గినది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పాఠశాల విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ జరిగినది. ప్రభుత్వ బడుల్లో 60% పిల్లలు ఉండగా 40% పైగా ప్రైవేటు, కార్పొరేట్ బడులలో ఉన్నారు. ఆర్థిక స్తోమత కలిగినవారు, మధ్య తరగతి, ఉన్నత ఆదాయ వర్గాలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మొదలైన వారందరూ తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. పేదలు, దళితులు, గిరిజనులు, అల్ప సంఖ్యాకవర్గాలు వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలు ప్రభుత్వ బడులలో చదువుతున్నారు. ప్రభుత్వ బడులలో చదువుతున్న పిల్లల్లో 84% బడుగు, బలహీనవర్గాలకు చెందినవారే. ఈ నేపథ్యంలో డిటెన్షన్ విధానం ప్రవేశపెడితే ప్రభుత్వ బడులలో ఫెయిల్యూర్స్ ఎక్కువగా ఉండి, డ్రాపౌట్స్ పెరగటమేకాక, ఈ పాఠశాలలు మరింత క్షీణించే ప్రమాదం ఉన్నది. పేద విద్యార్థులు బాలకార్మికులుగా మారతారు.


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ₹ | 150/- |
| అర్థ దశాబ్ది చందా | - ₹ | 650/- |
| దశాబ్ది చందా | - ₹ | 1250/- |


## ఇ-సేవా పుస్తకం

**పార్ట్-12 పెన్షన్ ప్రతిపాదనలు :**

ఉద్యోగి వివరాలు, పెన్షన్‌కు అర్హతగలవారి వివరాలు, మరణించిన ఉద్యోగి విషయంలో మరణ, కుటుంబ సభ్యుల వివరాల సర్టిఫికెట్‌లు అప్‌లోడ్ చేయాలి. పెన్షన్‌కు సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేయాలి, మంజూరు ఉత్తర్వులు అప్‌లోడ్ చేయాలి.

**ఇ-సేవా పుస్తకము నమోదులో ఇబ్బందులు :**

ఇ-సేవా పుస్తకం నమోదులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి.

1. సంబంధిత అధికారులకు శిక్షణ లేకపోతే అనేక సందేహాలను నివృత్తి చేసుకొనే అవకాశం వుండదు. కాబట్టి శిక్షణ ఇవ్వాలి. అవగాహన కల్పించాలి.
2. ఉన్నత పాఠశాలలో కంప్యూటర్, కంప్యూటర్ ఆపరేటర్లు లేకపోవడం వలన ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. నెట్‌సెంటర్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి.
3. ఎంఇఓలు ఎక్కువమంది ఉపాధ్యాయుల వివరాలు నమోదు చేయాలి. యం.ఆర్.సి.లలో సిబ్బంది లేరు.
4. ఉద్యోగం ప్రారంభం నుండి అన్ని రకాల ఉత్తర్వులు అందుబాటులో ఉండే అవకాశం లేదు. వాటిని అప్‌లోడ్ చేయడం కష్టం అవుతుంది. వివిధ కార్యాలయాలు మారటం, కొన్ని సందర్భాల లో ఉత్తర్వులు కాపీ ఇవ్వకపోవడం, కనిపించకుండా పోవడం తదితర సమస్యలు ఉంటాయి.
5. ఉత్తర్వులు బదులు ప్రస్తుత సేవాపుస్తకంలోని నమోదులే స్కాన్‌చేసి అప్‌లోడ్ చేసుకొనే అవకాశం వుండాలి.
6. ఏదైనా మార్పులు చేర్పులు అవసరమైతే డిడిఓ స్థాయిలోనే సవరించుకునే అవకాశం వుండాలి. (ఈ విషయంలో స్పష్టత లేదు.)
7. సర్వీసు ప్రారంభ ఫోటోలు ఉండే అవకాశం లేదు.
8. గడువు తేదీ దగ్గరపడిన తరువాత హడావిడి చేయడం సరియైనది కాదు. ముందుగా నమోదుకు అవకాశం కల్పించాలి. ఇంతవరకు వివరాలు ఏ విధంగా, ఎక్కడ నమోదు చేయాలో వివరణ లేదు.

## కుటుంబ సంక్షేమ పథకం చెక్కుల పంపిణీ

జిల్లాల మరణించిన బొక్కా శ్రీనివాసరావు, టివిఎస్‌వివి ప్రసాద్, బొంకు శోభన్‌బాబు కుటుంబ సభ్యులకు రెండు లక్షల యాభైవేల రూపాయల చెక్కులను కుటుంబ సంక్షేమ పథకం నుండి అందజేయడం జరిగింది. ఆయా ప్రాంతాలలో జరిగిన సంస్మరణ సభలలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, జి.ప్రభాకరవర్మ, మండలశాఖ బాధ్యులు పాల్గొనడం జరిగింది.

# రాతలో తప్పుల భయం

## (ఒక అనుభవం)

సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక



ఇంకా సెల్‌ఫోన్లు మార్కెట్లోకి రాలేదు. ఎస్‌టిడి బూత్‌ల కాలం. నేనొక ఎస్‌టిడి బూత్‌కు తరచూ వెళుతుంటాను. అక్కడ పనిచేసే కుమార్ అనే 18 సం॥ల యువకుడు పరిచయమయ్యాడు. ఒకరోజు కుమార్ నన్ను పలకరించాడు.

"సార్! మీరేమి చేస్తుంటారు?"

"పిల్లలకు అక్షరాలు నేర్పుతూ ఉంటా"

"మీరు టీచరా?"

"అవును."

"ఎక్కడ?"

"హైస్కూల్లో"

"హైస్కూల్లో అక్షరాలు నేర్పడమేమిటి?"

"ఈనాడు పిల్లల చదువులు అలాగే ఉన్నాయి. 10వ తరగతి పిల్లలైనా సరిగ్గా చదవలేరు. సరిగ్గా రాయలేరు. అందుకే అక్షరాలు నేర్పుతున్నాను. ఇంటి దగ్గర ఒకటిరెండు తరగతుల పిల్లలకు కూడా చదువు చెబుతూ ఉంటాను.

"ఒకటి రెండు తరగతుల పిల్లలకు చెప్పడం ఎందుకు?" కుమార్ అడిగాడు.

"నా పదవ తరగతి పిల్లలకు చదువు పోయింది అక్కడే గదా! పోగొట్టుకొన్న దగ్గరే వెతుక్కోవాలి గదా! పిల్లలకు అక్షరాలు ఎలా నేర్పాలో నేర్చుకుంటున్నాను."

"సార్, మీతో వివరంగా మాట్లాడాలి. వింటారా?"

"చెప్పు. నీవు చెప్పాలనుకొన్నదేమిటో వివరంగా ధైర్యంగా చెప్పు" అన్నాను.

"నా పరిస్థితీ అదే. నాకు తెలుగు సరిగా రాయడం రాదు. నాకు నేర్పిస్తారా? ఒత్తు అక్షరాలన్నా పొల్లులన్నా భయం. ఎక్కడ ఒత్తు అక్షరం రాయాలో ఎక్కడ పొల్లు ఇవ్వాలో తెలియడం లేదు. అందుకని రాయడమే మానుకొన్నా. మా అమ్మ ఉదయం టిఫిన్ చేసి అమ్ముతుంది. సరుకులు తెమ్మని డబ్బులు ఇస్తుంది. సరుకుల పేర్లకు సంబంధించి మొదటి అక్షరాలు గుర్తులుగా రాసుకొని కొట్టుకు వెళతాను. నా చీటీ చూసి చెబుతూ ఉంటే ఆ కొట్టువాడు రాసుకోకుండా నా చీటీ ఇమ్మని అడిగేవాడు. నేనెలా ఇచ్చేది? అందులో ఉండేది పొడి అక్షరాలే కదా! మా ఇద్దరి మధ్యా వాదులాట జరుగుతూ ఉండేది. చివరికి తెలిసినదేమిటంటే, ఆ కొట్టు అతనూ నా బాపతే. మీరు నాకు చదువు చెప్పాలి అన్నాడు."

"నువ్వేమి చదివావు?" అడిగాను.

"ఇంటర్ సబ్జక్టులు పోయాయి. టెన్త్ ఎలా పాసయ్యానో నాకే తెలియదు. టెన్త్ పాసయ్యా కదా అని ఇంటర్లో చేరా. ఇంటర్ చదవడం నా వల్ల కాదని తెలిసిపోయింది. నేనేగాదు నా ఫ్రెండు శంకర్ కూడా ఉన్నాడు. ఎదురుగా ఫోటో స్టూడియోలో పనిచేస్తున్నాడు" అంటూ వెళ్ళి శంకర్‌ను పిలుచుకొచ్చాడు.

"మీరు ఏ మీడియం" మీదేమి కులమన్నట్లున్నది నా ప్రశ్న. "ఒకటో తరగతి నుండి ఇంగ్లీషు మీడియం అటూ ఇంగ్లీషు రాదు ఇటూ తెలుగూరాదు. సార్ మా ఇద్దరికీ ఎలాగైనా మీరు తెలుగు రాయడం నేర్పాలి. ఎలా చెయ్యాలా అనుకొంటూ ఇంతకాలం ఆలోచిస్తూ ఉన్నాం. దేవుడిలా మీరు దొరికారు. ఎలాగైనా మీరు మాకు తెలుగు నేర్పాలి" అంటూ ప్రాధేయపడ్డారు.

ఫోటో స్టూడియోలో ప్రతిరోజు సాయంకాలం ఒక గంట చెప్పడం మొదలుపెట్టాను. వాళ్ళకు రాయడం తొంభై శాతం వచ్చు. వత్తులు, దీర్ఘాల దగ్గర కొన్నిసార్లు తప్పులు రాస్తున్నారు. కొన్నిసార్లు సరిగ్గా రాస్తున్నారు. తప్పుల్లేకుండా ఎలా రాయొచ్చో కొన్ని టెక్నిక్స్ చెప్పాను. తప్పులు ఎలా సరిచేసుకోవాలో చెప్పాను. వాడుకలో ఎక్కువగా వచ్చే వత్తు అక్షరాల పదాలు సుఖం, ముఖం, ధర్మం, ధైర్యం, భయం వంటి యాభై పదాలు గుర్తించి నేర్పించాను. పొల్లంటే దీర్ఘమనీ దీర్ఘంగా పలికే అక్షరాలను గుర్తించి పొల్లులు ఇవ్వమని చెప్పాను.

నేను చెప్పిన చదువుకంటే నా మాటల ద్వారా పొందిన ధైర్యమే వారికి ఎక్కువ మేలు చేసింది. వారంరోజుల్లో ధైర్యంగా రాయడం మొదలు పెట్టారు. అర్జీ, ఉత్తరం, ప్రామిసరీ నోటు వంటివి రాయడం నేర్పాను. ధరఖాస్తు ఫారాలు పూర్తి చేయడం నేర్చుకొన్నారు. తప్పులు లేకుండా రాయాలంటే బాగా పుస్తకాలు చదవాలని చెప్పి కథల పుస్తకాలు ఇచ్చాను. మా చదువు 15 రోజులకు పూర్తయింది.

రెండు నెలలు గడిచాయో లేదో శంకర్ సొంతంగా ఫోటో స్టూడియో పెట్టుకుంటే, కుమార్ ఒక ఫైనాన్స్ కంపెనీలో లెక్కలు రాయడానికి చేరాడు. ఇదీ పరిస్థితి. వ్యక్తి వికాసానికి భాషా సామర్థ్యాలు చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా జీవనోపాధికి మాతృభాష ప్రాధాన్యత ఎంతగానో ఉంది. మనకు ఎంతసేపూ ఇంగ్లీషు మీడియం, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే కనబడుతున్నారు. తొంభై శాతం మంది మాతృభాష ఆధారంగానే జీవనభృతి సంపాదించుకుంటున్నారు.

టీచర్లు నిరంతరం పిల్లల్ని తప్పులు పడుతూ తమ పాండిత్యంతో భయపెట్టడం మానాలి. కుమార్, శంకర్‌లాంటి లక్షలాది మంది విద్యార్థులు భయంతోనే ముడుచుకొని పోతున్నారు. అన్ని సంవత్సరాలు చదివిన చదువు భయం వలన ఎందుకూ పనికిరాకుండా పోయింది.

కొసమెరుపు ఏమిటంటే ఆ పిల్లలు పెద్ద వాళ్లయ్యారు. ఇప్పటికీ నా దగ్గర పుస్తకాలు తీసుకొని వెళుతూ ఉంటారు.

(తరువాయి 14వ పేజీలో )



# నిర్బంధాల మధ్య ఫ్యాప్టో ధర్నా

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలంటూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో జులై 11వ తేదీన విజయవాడలో భారీ ర్యాలీ – మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించింది. విద్యాశాఖ మంత్రి మరియు విద్యా శాఖ అధికారులకు నోటీసులు సమర్పించినా కదలిక రాలేదు.

ఈ దశలో ఫ్యాప్టో మహాధర్నాకు ఉపాధ్యాయులను సిద్ధం చేసింది.

సమస్యల పరిష్కారం పట్ల చొరవ చూపని ప్రభుత్వం ఫ్యాప్టో కార్యక్రమాలు జరగనీయకుండా పోలీసులచే అణిచివేసే ప్రయత్నం చేసింది. ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ఎన్నడూ లేనంత నిర్బంధం పెట్టింది. ధర్నా ముందురోజు ఉదయం 6 గంటల నుండి ఉపాధ్యాయ సంఘాల నాయకులను అరెస్టు చేశారు. పాఠశాలల వద్దకు పోలీసులు వచ్చి అరెస్టులకు దిగారు. జులై 10వ తేదీ అర్ధరాత్రి కార్యకర్తల ఇళ్ళవద్దకు వెళ్ళి అరెస్టులతో కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేశారు. బస్సులు ఎక్కేవారిని బస్టాండులలో, రైళ్ళు ఎక్కేవారిని రైల్వే స్టేషన్‌లో, హైవే చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేసి అరెస్టులుచేసి వేలాది మందిని పోలీసు స్టేషన్‌లలో దిగ్బంధనం చేశారు.

ఉపాధ్యాయ సంఘాల కార్యాలయాల వద్ద పోలీసులు మోహరించి ఫ్యాప్టో నాయకత్వాన్ని అరెస్టు చేయాలని ప్రయత్నించారు.

ఉద్యమాలను అణిచేకొలది ఉవ్వెత్తునలెగుస్తాయి అనేది చరిత్రలో అనుభవం అదేవిధంగా ఫ్యాప్టో ఉద్యమాన్ని అణచాలని అనుకున్నప్పటికి పోలీసుల నిర్బంధాలను ఛేదించుకుని 2వేలమంది మహాధర్నాకు హాజరయ్యారు.

### ధర్నా వద్ద పోలీసు పహారా!

ధర్నా చౌక్ వద్ద పోలీసు పర్మిషన్ ఉన్నప్పటికి వందలాదిమంది పోలీసులను కాపలాపెట్టి, పదులసంఖ్యలో వాహనాలు మోహరించారు. తీవ్ర ఉద్రిక్త వాతావరణంలో ధర్నా జరిగింది.

ధర్నాకు ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి అధ్యక్షత వహించగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, టీచర్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ముఖ్యమంత్రి హామీలు అమలుచేయకపోతే జులై 17 తర్వాత ఆమరణ నిరాహారదీక్షలకు దిగుతామని ఫ్యాప్టో నాయకత్వం ప్రకటించింది. అరెస్టు చేసిన ఉపాధ్యాయులను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధర్నా అనంతరం ఛలో ముఖ్యమంత్రి కార్యాలయానికి సిద్ధ పడగా పోలీసు అధికారులు ముఖ్యమంత్రి పేషీతో సంప్రదించగా ముఖ్యమంత్రి పర్సనల్ కార్యదర్శి గిరిజా శంకర్ చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని ఫ్యాప్టో నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానిస్తూ తమ ప్రతినిధులుగా విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రవీంద్రరెడ్డి మరియు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌లను ధర్నా శిబిరం వద్దకు పంపారు.

ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఆదేశములతో ఆ రోజు సాయంత్రమే విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్, కమీషనర్ సంధ్యారాణి సెక్రటేరియేట్‌లో 2 గంటలపాటు చర్చలు జరిపి అన్ని సమస్యల ఫైల్సు సిద్ధంచేసి పూర్తిస్థాయిలో సమావేశం జులై 20న ఏర్పాటు చేశారు.

### విద్యాశాఖాధికారులతో చర్చలు

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆధ్వర్యంలో కమీషనర్, జాయింట్ డైరెక్టర్ మరియు విద్యాశాఖ సిబ్బంది ఫ్యాప్టో నాయకత్వంతో చర్చలు జరిపారు.

### చర్చలలో ప్రధాన అంశాలు

1. స్పెషల్ టీచర్లకు ఆ కాలానికి ఇంక్రిమెంట్లు, 1991 నుండి సర్వీసులో చేరిన వారికి ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వర్తింపు. జిల్లాల నుండి అన్ని వివరాలు రప్పించి ప్రతిపాదనలు తయారుచేసి ఆర్థికశాఖకు పంపుటకు అంగీకరించారు. అందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

   స్పెషల్ టీచర్‌గా చేరిన తేదీనుండి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఉత్తర్వులు ఇచ్చినప్పటి నుండి ఆర్థిక లాభం ఇచ్చేవిధంగా అమలు చేయాలని ఫ్యాప్టో ప్రతిపాదించడమైనది.
2. ఉమ్మడి సర్వీసురూల్స్‌పై కోర్టులో కేసులు త్వరలో పరిష్కారం చేయాలి. లేదా పాత పద్ధతిలో ప్రమోషన్స్ ఇవ్వాలని ఫ్యాప్టో ప్రతిపాదించగా.

   న్యాయశాఖ వద్ద సలహా తీసుకుని జిపి ద్వారా కోర్టు అనుమతి కూడా పొంది ప్రమోషన్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
3. అంతర్‌జిల్లా బదిలీలు వెంటనే అమలు చేయుటకు జిఏడి నుండి కోరిన ప్రొఫార్మాల్లో వివరాలు పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
4. అన్ని ఉన్నత పాఠశాలల్లోని పండిత, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి. జిఓ ఎఎస్ నం.144 ద్వారా అప్‌గ్రేడ్ చేసిన పోస్టులు మిగిలిన 30% పోస్టులు కూడా ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని ఫ్యాప్టో ప్రతిపాదించింది.

విద్యాశాఖ లెక్కల ప్రకారం పండితులు 10224, పిఇటిలు 2603 పోస్టులు ఉన్నాయని అప్‌గ్రేడ్ చేయుటకు ప్రతిపాదనలు CSE Lr.No.882/Estt.-IV/2011, Dt.17.07.2018 ద్వారా ఫైనాన్స్‌కు పంపినట్లు తెలియజేశారు. 30% పోస్టులను భర్తీ చేయుటకు వెంటనే ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి పంపి తగుచర్యలు తీసుకొనేందుకు అంగీకరించారు.

### తూర్పుగోదావరి జిల్లాలో రిలీవింగ్ సమస్య

తూర్పుగోదావరి జిల్లాలో విలీన మండలాల్లో డెప్యుటేషన్‌పై పని చేస్తున్న ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి పలుమార్లు ప్రాతినిధ్యం చేయడమైనది. తూర్పుగోదావరి జిల్లాశాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టడంతో విద్యాశాఖ నుండి స్పెషల్ డిఎస్సీ వేయుటకు సదరు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఉత్తర్వులు ఇవ్వడమైనది.

### ఏలూరు కార్పొరేషన్‌లో అక్రమ డెప్యుటేషన్స్ రద్దు

ఏలూరు నగర కార్పొరేటషన్ పరిధిలో 60మంది ఉపాధ్యాయుల ను అక్రమంగా డెప్యుటేషన్స్ వేయడంతో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు మున్సిపల్ డైరెక్టర్‌లకు డెప్యుటేషన్స్ రద్దు చేయాలని ప్రాతినిధ్యం చేయడమైనది. ఏలూరు నగరశాఖ ధర్నా కార్యక్రమం చేపట్టింది.

మున్సిపల్ డైరెక్టర్ నుండి విచారణకు ఆదేశించారు. నగరపాలక అధికారులు వెంటనే అన్ని డెప్యుటేషన్స్ రద్దు చేశారు.

### బోధనేతర పనులు తొలగించాలి

పాఠశాల పని దినాల్లో ఉపాధ్యాయులకు బోధనేతర పనులు కేటాయించరాదని, విద్యార్థులను ర్యాలీలకు, రాజకీయ సమావేశాలకు ఉపయోగించరాదని జిల్లా కలెక్టర్లు పలు కార్యక్రమాలకు ఉపాధ్యా యులను వినియోగించరాదని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి జులై 13న ప్రాతినిధ్యం చేయడమైనది. సానుకూలంగా స్పందించిన ముఖ్య కార్యదర్శి బోధనేతర పనులు కేటాయించవద్దని కలెక్టర్‌లకు ప్రత్యేకంగా ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

### ఎయిడెడ్ కరస్పాండెట్స్‌ను చెక్కర్‌లుగా నియమించరాదు

ఎయిడెడ్ టీచర్లకు సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లించే క్రమంలో కరస్పాండెంట్‌లను చెక్కర్‌లుగా నియమించరాదని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎంఇఓల ద్వారానే జీతాలు చెల్లించాలని విద్యాశాఖ కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. దీనిపై పరిశీలించి ఉపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు.

### ఎయిడెడ్‌లో సర్‌ప్లస్ ఉపాధ్యాయులకు పర్మినెంట్ పోస్టింగ్స్ చూపించాలి

ఎయిడెడ్ పాఠశాలల్లో సర్‌ప్లస్‌గా గుర్తించిన ఉపాధ్యాయులను తాత్కాలికంగా డెప్యుటేషన్ వేయడం కాకుండా ఇతర యాజమాన్యాలలో పర్మినెంట్‌గా పోస్టింగ్స్ ఇవ్వాలని విద్యాశాఖ కమీషనర్‌కి ప్రాతి నిధ్యం చేయడమైనది. కోర్టు కేసుల వల్ల రేషనలైజేషన్ ప్రక్రియ ఆగి ఉందని, అదనంగా గుర్తించిన ఉపాధ్యాయులను ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### ఎంఇఓ ఖాళీలు భర్తీ చేయాలి


పి.బాబురెడ్డి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అప్పటివరకు ఆయా మండలాల్లోని ప్రధానోపాధ్యాయు లను ఇన్‌చార్జీలుగా నియమించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయగా అందుకు తగిన ఉత్తర్వులను ఇచ్చేందుకు అంగీకరించారు.

### ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆర్‌జెడి కార్యాలయం ఏర్పాటు చేయాలి

రాష్ట్ర విద్యాశాఖలో జోన్-1గా పరిగణిం చిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు విశాఖ కేంద్రంగా ఆర్‌జెడి కార్యాలయం ఏర్పాటుచేసి, ఆర్‌జెడి మరియు తగిన సిబ్బందిని కేటాయించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

విశాఖ ఆర్‌జెడి కార్యాలయం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### 24 సం॥ల స్కేలుకు డిపార్ట్‌మెంట్ టెస్టులు మినహాయించాలి

కేటగిరి-3 టీచర్లకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌లో 24 సం॥ల స్కేలు పొందుటకు 50 సం॥ల వయస్సు దాటినవారికి డిపార్ట్‌మెంట్ టెస్టులు మినహాయింపు ఇవ్వాలని పాఠశాల కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. అందుకు తగిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి ఫైనాన్స్ అనుమతితో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు అమలు చేయాలి

మున్సిపల్ ఉపాధ్యాయులకు జిఓ 506 పరిధిలోని అంతర్ జిల్లా బదిలీలు మరియు జిఓ 507 పరిధిలోని రిక్వెస్టు బదిలీలు అమలు చేయుటకు సత్వర చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు డైరెక్టర్‌లకు ప్రాతినిధ్యం చేయడమైనది.

అంతర్‌జిల్లా బదిలీలు జిఏడి నిబంధనల మేరకు ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిఓ 507 పరిధిలోని రిక్వెస్టు బదిలీల అమలుకు సమయం కేటాయిస్తూ ఉత్త ర్వులు ఇవ్వాలని ముఖ్యమంత్రి అనుమతి కోసం పంపినట్లు తెలిపారు.

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# క్విట్ సిపిఎస్

## ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ సాగుతున్న జాతాలు

ఉద్యోగుల జీవితాల్లో కల్లోలం సృష్టించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలనే డిమాండ్‌తో ఫ్యాప్టో ఆధ్వర్యంలో "క్విట్ సిపిఎస్" నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జాతాలు ఉపాధ్యాయుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తున్నాయి.

క్విట్ సిపిఎస్ – ఉయ్ వాంట్ ఓపిఎస్, పెన్షన్ భిక్ష కాదు – ఉద్యోగుల హక్కు, సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి అంటూ నినాదాలతో మార్మోగుతూ వందలాదిమంది ఉపాధ్యాయులు వెంటరాగా జాతా వాహనాలు ఉప్పెనలా కదులుతున్నాయి.

జులై 30వ తేదీన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో వందలాది మంది కార్యకర్తలు, ఉపాధ్యాయులు వెంటరాగా రెండురోజుల పాటు జిల్లాలోని 21 ప్రధాన కేంద్రాల ద్వారా ఉత్తేజకరంగా సాగింది. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రారంభించి అన్ని జిల్లాల్లో జాతా చివరి వరకు కొనసాగుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర కార్యదర్శులు గౌంటి గిరిధర్, డి.రాము, ఎం.వాగ్దేవి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహన్‌రావు, సిహెచ్.రవీంద్ర, జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సిక్కోలు పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ సిపిఎస్ రద్దుపై గీతాలాపలనతో ఉరకలెత్తుతూ సాగిన జాతా పార్వతీపురం వద్ద విజయ నగరం జిల్లాలో ప్రవేశించి 11 కేంద్రాలలలో ర్యాలీ– సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి, జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆగస్టు 4వ తేదీ విశాఖలో తగరవపువలస వద్ద వందలాదిమంది ఉపాధ్యాయులు ఆహ్వానంతో ప్రవేశించింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వై.ఆర్.ఆర్.కె.ప్రసాద్, కె.కె.జాజులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు. విశాఖ మన్యంలో చరిత్రలో నిలిచిపోయేలా వేలాది మందితో ర్యాలీగా కొనసాగిన ఈ యాత్ర ఆగస్టు 7వ తేదీన తూర్పుగోదావరి జిల్లా తునిలో ప్రవేశించింది. తూర్పుగోదావరి జిల్లాలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, నాయకులు రెడ్ టీ–షర్ట్లు ధరించిన సిపిఎస్ సైనికులు వెంటరాగా ఉత్తేజంతో ఉద్వేగంతో కదులుతోంది.

అనంతపురం జిల్లా లేపాక్షిలో ప్రారంభమైన మరో జాతా రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి ప్రారంభించారు. అనంతరం వంద లాదిమంది కార్యకర్తలు, ద్విచక్ర వాహనాలతో రాష్ట్ర జాతా వాహనం జిల్లాలో 3 రోజులపాటు 21 కేంద్రాలలో ర్యాలీలు, సభలు జరిపారు. అన్ని కేంద్రాలలో ఉపాధ్యాయులు ఘనమైన ఆహ్వానం పలకడంతో పాటు ఉద్యమ స్ఫూర్తితో ర్యాలీల్లో, సభల్లో పాల్గొన్నారు. సిపిఎస్ రద్దు అయ్యే వరకు పోరాడాలని పట్టుదలతో ముందుకు సాగారు. మూడవ రోజు తాడిపత్రి పట్టణంలో ముగింపు సభ జరిగింది.

ఈ జాతాలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఆగస్టు 2వ తేదీన ఈ యాత్ర కడప జిల్లా పులివెందులులో ప్రవేశించింది. సుమారు 400మందితో ఉపా ధ్యాయులు ఆహ్వానం పలుకగా ఆగస్టు 2,3 తేదీల్లో జిల్లాలో 8 ప్రధాన కేంద్రాలలో ర్యాలీలు – సభలు నిర్వహించారు. 3వ తేదీన జమ్ములమడుగు కేంద్రంలో వర్షాన్ని సైతం అధిగమించి ర్యాలీ–సభ జరిపారు.

కడప జిల్లాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, జిల్లా అధ్యక్షులు, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎం.విజయకుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు మరియు జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు 11మంది రెడ్ టీ–షర్ట్ ధరించి సిపిఎస్ సైనికులు రెండు రోజులు జాతాలో పాల్గొన్నారు.

ఆగస్టు 4వ తేదీన కర్నూలు జిల్లాలో సంజాల మండలం నోస్సాం నుండి జాతా ప్రారంభమైంది. కర్నూలు జిల్లాలో 4,5,6 తేదీల్లో 3 రోజుల్లో 30 కేంద్రాల్లో ర్యాలీలు సభలు నిర్వహించడ మైనది. ఎమ్మిగనూరు, ఆదోనిలతో సహా పలు కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు చేయగా పెద్ద సంఖ్యలో మహిళా ఉపాధ్యానియులు పాల్గొన్నారు. ఆత్మకూరులో జరిగిన సభతో కర్నూలు జిల్లాలో జాతా ముగిసింది.

ఈ జాతాలో రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, రాష్ట్ర మాజీ గౌరవాధ్యక్షులు ఎన్.నర్సింహుడు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.సుధాకర్, జె.యల్లప్ప మరియు నాయకులు పాల్గొన్నారు.

ఆగస్టు 7వ తేదీన గుంటూరు జిల్లా వినుకొండలో సుమారు 600మంది పైగా పాల్గొని ర్యాలీలు, సభలు నిర్వహించారు. సిపిఎస్ రద్దుకోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధం అంటూ వందలాదిమంది సిపిఎస్ ఉపాధ్యాయులు జాతాలో పాల్గొన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని టోపీలు ధరించి ఆకర్షణీయంగా జాతా సాగుతోంది.

మూడవ జాతా చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి నియోజకవర్గం కేంద్రం కుప్పంలో జులై 31వ తేదీన ప్రారంభమైనది సుమారు వెయ్యిమంది పాల్గొన్న కుప్పం ర్యాలీని రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి ప్రారంభించారు. చిత్తూరు జిల్లాలో జాతా ప్రతి ప్రధాన కేంద్రంలో ఆహ్వానం పలకడమేకాదు జాతాతో పాటు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో కదిలారు. మహిళా ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు పలు కేంద్రాల్లో సభలు, ర్యాలీలు నిర్వహించి జిల్లా అంతట ఉద్యమ వాతావరణం కల్గించారు. 2వ తేదీ సాయంత్రం శ్రీకాళహస్తిలో 600మందిపైగా ర్యాలీ, ముగింపు సభలో పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్ రెడ్డితోపాటు జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి, ప్రధానకార్యదర్శి మరియు ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.వి.రమణ, పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఆగస్టు 3వ తేదీన జాతా నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ప్రవేశించారు. నెల్లూరులో 3 రోజులు 14 కేంద్రాలలో ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించారు. 40మంది రెడ్ టీ–షర్ట్ ధరించి సిపిఎస్ ఉపాధ్యాయ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఆగస్టు 5వ తేదీ సాయంత్రం కావలిలో బహిరంగసభతో నెల్లూరు జిల్లాలో యాత్ర ముగిసింది.

ఈ జిల్లాలో రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డితోపాటు యండపల్లి శ్రీనివాసులురెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య, ప్రధానకార్యదర్శి, జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎన్.నవకోటేశ్వరరావు ఇతర ఫ్యాప్టో సభ్య సంఘాలు, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# క్విట్ సిపిఎస్

## శ్రీకాకుళం రాజాం ప్రారంభమైన ఫ్యాప్టో జాతా

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో జులై 30న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో ప్రారంభమైన పోరాట యాత్ర ఆయా కేంద్రాలలో బహిరంగ సభలను నిర్వహిస్తూ రాజాం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలకు చేరుకుని బహిరంగ సభను నిర్వహించింది.

జులై 31న రాజాంలో జరిగిన బహిరంగ సభకు ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ రెడ్డి మోహనరావు ఆహ్వానం పలుకగా ఫ్యాప్టో చైర్మన్ టెంక చలపతిరావు అధ్యక్షత వహించారు. బహిరంగ సభలో ఫ్యాప్టో రాష్ట్ర కో-కన్వీనర్ పి.పాండురంగవరప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీలు ప్రసంగిస్తూ సిపిఎస్ అమలు విషయంలో వామపక్షాలు మినహా అన్ని రాజయపార్టీలు బలపర్చి పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని తెచ్చాయన్నారు. 30 యేండ్ల కాలం పనిచేసే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వ పెన్షన్ లేకుండా చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గమైన విధానం అని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యమాలతో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

బహిరంగ సభలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎన్నికల ముందు సిపిఎస్ రద్దు చేయకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పేందుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫ్యాప్టో, సిపిఎస్ నాయకులు ప్రసంగించారు.



# క్విట్ సిపిఎస్

## అనంతపురం నుండి ప్రారంభమైన ఫ్యాప్టో జాతా

అనంతపురం జిల్లా ప్రసిద్దిగాంచిన లేపాక్షి నుండి "క్విట్ సిపిఎస్" జాతా ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి జులై 31న ప్రారంభించడం జరిగింది. ఫ్యాప్టో చైర్మన్ బాబురెడ్డి మాట్లాడుతూ ఈ జాతా ఆగస్టు 10వరకు కొనసాగి ఆగస్టు 11న విజయవాడలో భారీ ర్యాలీ - బహిరంగ సభతో ముగుస్తుందని, అలాగే సెప్టెంబర్ 1న కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభం కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, కోశాధికారి జయచంద్రారెడ్డి, కార్యదర్శులు రామప్పచౌదరి, అనిల్ కుమార్, ఓబులేస్, అశ్వత్తప్ప, దేవేంద్రమ్మ, ప్రమీళమ్మ, సరళ, ఆడిట్ కన్వీనర్ సాయినాధ్‌బాబు, నాయకులు ఖాన్, లింగమయ్య, సురేష్, మారుతి, రఘురామయ్య, శ్రీరాములు, రఘు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం హిందూపురం, మడకశిర, పెనుగొండ, కొత్త చెరువు, పుట్టపర్తి, గోరంట్ల, కదిరి చొరుకోవడం జరిగింది. రెండవ రోజు కదిరి నుండి ప్రారంభమై ముదిగుబ్బ, ధర్మవరం, రాప్తాడు, అనంతపురం, కళ్యాణదుర్గం, రాయదుర్గం, కోణీకల్లు మీదుగా ఉరవకొండ చేరుకోవటం జరిగింది. 3వ రోజు ఉరవ కొండ, వజ్ర కరూర్, గుంతకల్లు, గుత్తి, పామితి, తాడిపత్రి వరకు ఉత్సాహ భరితంగా జాతా జరిగింది. మూడు రోజులు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, లింగమయ్య జాతాతోపాటు ఉన్నారు. ప్రతిచోట 300మందితో బైక్‌ర్యాలీ జరిగింది.




# క్విట్ సిపిఎస్

## చిత్తూరులో ప్రారంభమైన ఫ్యాప్టో జాతా

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) పిలుపులో భాగంగా చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుండి రాష్ట్ర రాజధాని విజయవాడ వరకు "క్విట్ సిపిఎస్" జాతాను జులై 31న అత్యంత ఉత్సాహపూరితంగా కుప్పం చెరువుకట్ట నుండి ఐదు వందలమంది బైకులతో ర్యాలీని ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సుమారు 3 కిలోమీటర్లు కొనసాగి అనంతరం కుప్పం బస్టాండ్ ప్రాంతానికి చేరుకుని ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో భారీ బహిరంగ సభ ప్రారంభం అయింది.

చిత్తూరు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ పి.రమేష్, సెక్రటరీ జనరల్ జివి రమణల ఆధ్వర్యంలో సభ ప్రారంభం అయింది. ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 1,86,000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానం సరైన విధానం కాదని, దీనివల్ల ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించే పరిస్థితి లేదని, ఇప్పటికే అనేకసార్లు పోరాటాలు చేశామని, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేక పోవడంతో ఐక్యఉద్యమాల ద్వారా ఫ్యాప్టో ఒకే ఒక అజెండగా క్విట్ సిపిఎస్ జాతాలు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుండి విజయవాడకు నిర్వహిస్తున్నామని, ఈ జాతాలు 12 రోజుల పాటు వివిధ జిల్లాలగుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులను చైతన్య పరుస్తూ కొనసాగుతూ, చివరకు ఆగస్టు 11న విజయవాడలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ-బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, అప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే సెప్టెంబర్ 1వ తేదీన మాస్‌క్యాజువల్ సెలవులు పెట్టి అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్ కార్యాలయాలను దిగ్బంధనలు చేపడతామని హెచ్చరించారు.

ఏపిజెఎసి సెక్రటరీ జనరల్, ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు సిహెచ్. సుధీర్‌బాబు, ఫ్యాప్టో రాష్ట్ర కో-చైర్మన్ వెంకటేశ్వరరావు, ఎం.రమణయ్యలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కె.ముత్యాల రెడ్డి, జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ టి.రఘుపతిరెడ్డి, కో-కన్వీనర్లు ఎస్.పి.బాషా, శశికుమార్, కుప్పం నియోజకవర్గంలోని అన్ని మండల యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ఫ్యాప్టో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**(9వ పేజీ తరువాయి)**

## రాతలో తప్పుల భయం

భాషను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలంటే చదవడం రాయడం అనే రెండు నైపుణ్యాలు నేర్చుకొని ఉండాలి. ఇందులో రాయడం అనే నైపుణ్యం ఉంటేనే మన అభిప్రాయాలు ఇతరులకు సమర్ధవంతంగా తెలియజేయగలం. జీవన అవసరాలు తీర్చుకోగలం. ఇందుకు నిరంతర గ్రంధపఠనం కూడా దోహద పడుతుంది.

**ఒత్తు అక్షరాల భయం**

చాలామంది పెద్దలూ, టీచర్లు సైతం రాతలో తప్పులు పోతాయనే భయంతో అవసరమైనప్పటికీ తెలుగులో రాయరు. ఇతరుల చేత రాయించడమో లేదా అవసరాన్ని వాయిదా వేసుకోవడమో చేస్తారు.

ఈ భయం ఎక్కువగా వత్తు అక్షరాలకు (మహాప్రాణాలు ఖ ఘ ఛ ఝ ఠ ఢ థ ధ ఫ భ) సంబంధించినదే. ఎక్కడ వత్తు అక్షరాలు ఉండాలో గుర్తించలేరు. ఇది కష్టమే. ఎందుకంటే మనం మాట్లాడే భాషలో వత్తు అక్షరాలు పలకడంలేదు. అలా వత్తి పలికే సంప్రదాయం తెలుగు భాషకు లేదు. ఇవి సంస్కృత పదాలు. పైగా ఉచ్ఛారణను బట్టి మనం తెలుగు రాస్తూ ఉంటాం. ఉచ్ఛారణలో లేని అక్షరం రాయడం అంటే కష్టమే కదా! అందుకే మన పండితులు వికృతులను ఆమోదించారు. ధర్మం-దమ్మం, స్థంభం-కంబం; మరి ఈ వికృత శబ్దాలు ఆమోదించినప్పుడు దర్మం, స్తంబం, అనే పదాలు ఎందుకు ఆమోదించం. వికృతులకంటే ఇవి మన ఉచ్ఛారణకు మరింత దగ్గరగా ఉన్నాయి గదా! దు:ఖం- అనే శబ్దాన్ని దుక్కం అని, సంఘం - అనే శబ్దాన్ని సంగం అని రాస్తే వచ్చే నష్టం ఏముంది? మనం ఆలోచించాలి. మార్పుకు సిద్ధ పడాలి.

మనం రూపం మారిన వత్తు అక్షరాల గురించి (క-ఖ, గ-ఘ) మాట్లాడుకొంటున్నాం. రూపం మారిన వత్తుల (క-్క మ-్మ) గురించి మాట్లాడుకొంటున్నాం - ఇవి ఎలాగో కష్టపడి నేర్చుకొంటాం.

కాని జీవితాంతం వెంటాడేవి వత్తు అక్షరాలు - చేయి తిరిగిన రచయితలు కూడా ఒక్కోసారి సందేహంలో పడిపోతుంటారు. ముఖ్యంగా భ ధ-ఈ రెండక్షరాలు ఎక్కువ ఇబ్బంది పెడుతూ ఉంటాయి. ఈ రెండక్షరాలకు సంబంధించి నిత్యం వాడుకలో ఉన్న పదాలనైనా గుర్తించి ప్రత్యేకంగా నేర్పడం అవసరం. వత్తు అక్షరాల ప్రమేయం లేకుండానే రాసే సంప్రదాయం అన్నా రావాలి.

భయంతో బాధపడే కంటే చిన్న మార్పుతో ధైర్యంగా రాసే వీలు కల్పించడం అవసరం కాదా!

రాతలో మార్పులు ఉపాధ్యాయులే తీసుకురాగలరు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ అరెస్టులు

**విజయనగరం జిల్లా**

### ఉపాధ్యాయ ఉద్యమంపై ఉక్కుపాదం



**టౌన్, పార్వతీపురం, నెల్లిమర్ల :** ఉపాధ్యాయ సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యాన జులై 11న విజయవాడలో తలపెట్టిన భారీ ప్రదర్శనను భగ్నం చేసేందుకు ప్రభుత్వం వారిపై ఉక్కుపాదం మోపింది. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాలు చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులను వెళ్ల నీయకుండా పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధాలకు పాల్పడ్డారు. పాఠశాలల వద్ద, విజయనగరం, పార్వతీపురం, పలు మండల కేంద్రాల్లోనూ నాయకులను అరెస్టు చేసేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు కాపు కాశారు. జిల్లా కేంద్రంలో రాత్రి 10 గంటల వరకు నాయకులెవరూ విజయవాడ వెళ్లకుండా అడ్డుకు నేందుకు జల్లెడ పట్టారు. అన్ని కార్యాలయాలు చుట్టూ రాత్రి 10 గంటల వరకు తిరుగుతూ ఉపాధ్యాయులను అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు.



యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రామును పాఠశాల విడిచిపెట్టిన అనంతరం బయటకు వస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని నెల్లిమర్ల స్టేషన్‌కు తరలించారు. ఆయనతోపాటు యుటియఫ్ మండల నాయకులు పత్తివాడ త్రినాధ్, ఎం.రామారావు, పి.రాము నాయుడును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



పార్వతీపురం సుందరయ్య భవనంలో ఉన్న యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళీమోహనరావు, కార్యదర్శి తోట రమేష్‌లను సంప్రదింపుల పేరిట రూరల్ ఎస్ఐ అదుపులోకి తీసుకుని పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

గరివిడిలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎ.ఎస్.శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి రఘునాధరాజు, సహాధ్యక్షులను జి.లక్ష్మణలను ఎస్ఐ శ్రీనివాస్ స్టేషన్‌కు పిలిపించి ధర్నాకు వెళ్లడం లేదని పూచి కత్తు రాయించుకుని విడిచిపెట్టారు. నాయకుల అరెస్టులను నిరసిస్తూ నెల్లిమర్ల, గంట్యాడ మండలాల్లో ఉపాధ్యాయులు ఆందోళనలు చేశారు. అక్రమ అరెస్టులతో ఫ్యాప్టో ఉద్యమాన్ని ఆపలేరని, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



యుటియఫ్ నాయకుల అరెస్టుకు నిరసనగా పార్వతీపురం పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు జులై 10న రాత్రి రాస్తారోకో చేశారు. నాయకులను విడుదల చేసేవరకు అక్కడినుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు.

### నిర్బంధాలు దుర్మార్గం

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలు ఇవ్వాలని కోరుతూ శాంతియుతంగా చేపట్టనున్న ధర్నాకు తరలివెళ్తున్న తమను అరెస్టు చేయడం దుర్మార్గమని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.శేషగిరి అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమస్యలను పరిష్కరించాలని, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. తక్షణమే సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఫ్యాప్టో నాయకుల అరెస్టు అన్యాయం

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో జులై 11న జరిగిన భారీ ప్రదర్శనకు వెళ్లే ఫ్యాప్టో నాయకులను జులై 10న అక్రమంగా అరెస్టులు చేయడం దుర్మార్గమని ఉపాధ్యాయులు ఖండించారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ధర్నాలు, నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు తమ నిరసన తెలిపారు. సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని అమలు చేయకపోగా, నిర్బంధాలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ తీరుపట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**తెర్లాం :**

ఫ్యాప్టో నాయకుల అరెస్టులు అన్యాయమని ఉపాధ్యాయ సంఘాలు, నాయకులు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట రోడ్డుపై ధర్నా చేశారు. కార్యక్రమంలో నాయకులు ముని

స్వామి, జి.అజయ్‌కుమార్, శాంతకుమార్, ఎం.సింహాచలం, యు.సింహాచలం పాల్గొన్నారు.



**బలిజపేట :** విజయవాడలో మహాధర్నాకు వెళ్తున్న ఫ్యాప్టో నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం దుర్మార్గమని ఉపాధ్యాయులు ఖండించారు. ఈ మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమం నాయకులు పి.ధనుంజయరావు, వి.ధనుంజయనాయుడు, కెవిఎస్ మూర్తి, ఎం.శేషగిరి, చంద్రశేఖర్, నారాయణ స్వామి, ఎస్.శ్రీను, వకీరునాయుడు పాల్గొన్నారు.

**రామభద్రపురం :** ఫ్యాప్టో నాయకుల అరెస్టులకు నిరసనగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి నిర్బంధాలకు పాల్పడడం గర్హనీయమన్నారు.

**జామి :** స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.

**బొండపల్లి :**



ఫ్యాప్టో నాయకుల అరెస్టులకు నిరసనగా స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాల్సిపోయి నిర్బంధాలకు పాల్పడడం దుర్మార్గమన్నారు.

**కొత్తవలస :** ఫ్యాప్టో నాయకులు అక్రమ అరెస్టులకు నిరసనగా కంటకాపల్లి జెడ్పిహెచ్ స్కూల్ ఆవరణలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. స్కూల్ కమిటీ కార్యదర్శి ఎన్.ఎరకయ్య, టి.వినోద్‌కుమార్, కె.వెంకటరావు పాల్గొన్నారు.

ఫ్యాప్టో ధర్నాను భగ్నం చేయడానికి జిల్లాలో ఉపాధ్యాయులు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు, ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు పాల్గొన్నారు.

**దత్తిరాజేరు :** ఉపాధ్యాయ సంఘాల నాయకులు అక్రమ అరెస్టులకు నిరసనగా మండలంలోని దత్తి హైస్కూల్లో ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుప్తా, యుటియఫ్ నాయకులు రాంప్రసాద్, అప్పారావు, రవి, ఉపాధ్యాయులు భాస్కరరావు, నీలాద్రినాధ్ పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### ఫ్యాప్టో ధర్నాను భగ్నం చేయడానికి ముందస్తు అరెస్టులు

పెండింగ్ సమస్యల సాధనకై ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జులై 11వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను భగ్నం చేయడానికి జిల్లాలోని యుటియఫ్ నాయకత్వాన్ని పోలీస్ యంత్రాంగం ముందస్తు అరెస్టులు చేసింది. జిల్లా బాధ్యులు ఎన్.విశ్వనాథ్, కె.సురేష్‌కుమార్ లతోపాటు వివిధ శాఖల బాధ్యులను అరెస్ట్ చేశారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### పోలీసుల అదుపులో యుటియఫ్ నేత



**భీమవరం :** ఉపాధ్యాయ సమస్యలపై అమరావతిలో జులై 11న జరుగనున్న ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటారని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.గోపిమూర్తిని జులై 10న రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమరావతి వెళ్లకుండా నిలువరించేందుకు 1టౌన్ పోలీసులు ముందస్తుగా ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషనఎకు తరలించారు. సమాచారం అందుకున్న యుటియఫ్ నేతలు, ఉపాధ్యాయులు రాత్రి 10.30 గంటలకు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. గోపీమూర్తిని పోలీసులు స్టేషన్‌కు తరలించడం అన్యాయమని నినాదాలు చేశారు. ఆయనను తక్షణం విడుదల చేయాలంటూ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో విజయరామరాజు, వామనమూర్తి, శ్రీనివాస్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### ఉపాధ్యాయులను నిర్బంధించడం హేయమైన చర్య



**పామర్రు :** న్యాయసమ్మతమైన తమ కోర్కెల సాధనకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జులై 11న విజయవాడలో నిర్వహించతున్న ర్యాలీ – మహాధర్నా కార్యక్రమానికి వెళ్ళడానికి సిద్ధమవుతున్న ఉపాధ్యాయులను ఒకరోజు ముందుగానే అరెస్టు చేయడం హేయమైన చర్య అని యుటియఫ్ జిల్లా కార్యదర్శి జె.రాంప్రసాద్ అన్నారు. ప్రభుత్వం హామీలపై మాట ఇచ్చి దాటవేసే ప్రయతం చేస్తోందన్నారు. అందుకు

నిరసనగా ర్యాలీ–మహాధర్నా కార్యక్రమానికి వెళ్ళడానికి సిద్ధమవుతున్న తమ వారిని అరెస్టులతో అడ్డగించారన్నారు. తమ హక్కులు సాధించేవరకు ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. పామర్రు మండల యుటియఫ్ బాధ్యులైన యం.రవీంద్ర ప్రసాద్, అప్పికట్ల జవహర్‌బాబులను కూడా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు.

### ఉపాధ్యాయ సంఘాల నాయకుల అరెస్టు



**వీరులపాడు :** విజయవాడలో ఫ్యాప్టో తలపెట్టిన ఉపాధ్యాయ ధర్నాకు వెళ్లకుండా మండలంలోని యూనియన్ నేతలను జులై 11న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిపిఎస్ విధానంతో పాటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తలపెట్టిన ర్యాలీకి విజయవాడ తరలివెళ్తున్న మండల నాయకులు రామకృష్ణ, హరి ప్రసాద్, శ్రీరామ్మూర్తిలతోపాటు నలుగురు సభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

**కంచికచర్ల :**



ఫ్యాప్టో పిలుపుమేరకు ధర్నాలో పాల్గొనేందుకు విజయవాడ వెళ్తున్న వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులను జులై 11న ఉదయం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాయకులు సిహెచ్ విక్టర్ నగేష్‌బాబు, బుచ్చిబాబు, బిక్షమయ్య, అంజిరెడ్డి, రవికుమార్, మురళి, సుధాకర్, రమేష్, ఫణికుమార్, నాగేశ్వరరావులను పోలీస్టేషన్‌కు తరలించారు.

### ఫ్యాప్టో సభ్యులను పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**మైలవరం :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సభ్యులను జులై 11న పోలీసులు ఆదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎంతోకాలంగా ఆపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ–మహాధర్నాకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిని అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సమాఖ్య సభ్యులు పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, బి.వనరామ్, పి.శ్రీనివాసరావు, ఎం.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

### ముందస్తు అరెస్టులు దుర్మార్గం



**జి.కొండూరు :** ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరగనున్న చలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలి వెళ్లకుండా ఉండేందుకు జి.కొండూరు మండల యుటియఫ్ నాయకులను పోలీసులు జులై 10 రాత్రి అదుపులోకి తీసుకుని జులై 11న విడుదల చేశారు. యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ అరెస్టులతో నిరసనలను ఆడ్డుకోవాలని చేస్తే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

**రెడ్డిగూడెం :** ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ–ధర్నాను అడ్డుకునేందుకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి, డి.మల్లేశ్వరరావులను అరెస్టుచేసి రెడ్డిగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యుటియఫ్ మండల కార్యదర్శి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ దమననీతికి నిదర్శమని అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు.

**ఆగిరిపల్లి :**



ఫ్యాప్టో ఆధ్వర్యంలో జులై 11న నిర్వహించతలపెట్టిన ర్యాలీ – మహాధర్నాకు బయలుదుతున్న ఆగిరిపల్లి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.జ్ఞానసుందరం, ఎం.జోగిరాజు మరియు జిల్లా కార్యదర్శి రెడ్డి వెంకటేశ్వరరావులను, కార్యదర్శులు కృష్ణ, జలసూత్రం వెంకటేశ్వరరావు, వెంకట్రావులను ఆగిరిపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేయటం జరిగింది.

**గుంటూరు జిల్లా**

### ఫ్యాప్టో నాయకుల అప్రజాస్వామిక అరెస్టుకు తీవ్ర ఖండన

జులై 11న ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడలో జరగనున్న ధర్నాను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ప్రయోగించిందని ఫ్యాప్టో గుంటూరు జిల్లా కమిటీ తీవ్రంగా

ఖండించింది. ఎవరూ నిద్రలేవకముందే ఇంటికి వెళ్ళి ఫ్యాప్టో గుంటూరు జిల్లా చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావును అరెస్టు చేశారు. ప్రజాస్వామికంగా జరిగే పోరాటాలలో ప్రాథమిక దశ ధర్నా చేయడం, దానికి అంగీకరించి ఇప్పుడు అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం. ఫ్యాప్టో చైర్మన్‌ను విడుదల చేయాలని ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.




మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు సిఐతో మాట్లాడి ఫ్యాప్టో చైర్మన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామికంగా అడుగుతున్న హక్కులను నెరవేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని, అది ప్రభుత్వం కనీస బాధ్యత అని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉద్యమాలను నిర్బంధాల ద్వారా ఆపడం ఎవరితరం కాదని, ఎంత నియంతృత్వాన్ని ప్రయోగిస్తే ఉద్యమాలు అంత ఉవ్వెతున ఎగిసి పడతాయని ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలనే అమలు చేయమని అడిగితే అరెస్టులు చేస్తారా? అని నిలదీశారు. ప్రధానంగా సిపిఎస్‌ను రద్దు చేయాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, నెలరోజులు గడుస్తున్నా పుస్తకాలు, యూనిఫాం ఇవ్వలేదని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు తదితర పెండింగ్ సమస్యలు పరిష్కరించమని అడగడం ఏ మాత్రం నేరమో చెప్పాలని నిలదీశారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యమంపై ఉక్కుపాదం మోపడం దుర్మార్గ చర్య అని అన్నారు. జెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ చాలా సులభంగా పరిష్కరించదగిన సమస్యలను అరెస్టుల ద్వారా జటిలం చేస్తుందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తరువాత మార్కెట్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నాయకత్వం, సభ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**అచ్చంపేట :** విజయవాడలో తలపెట్టిన "ర్యాలీ–మహాధర్నా"కు విఘాతం కలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఉన్న ఫ్యాప్టో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులను అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుననుసరించి అచ్చంపేట మండలం, గుంటూరు జిల్లానందు ఫ్యాప్టో సంఘ నాయకులు, కార్యకర్తలు అచ్చంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం అక్రమంగా అరెస్టు చేసిన ఫ్యాప్టో నాయకులను విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేయడం జరిగింది.

### అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



**మంగళగిరి :** ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఫ్యాప్టో మంగళగిరి డివిజన్ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్ అన్నారు. జులై 11వ తేదీన ఫ్యాప్టో చేపట్టిన రాష్ట్రస్థాయి మహార్యాలీ–ధర్నాను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ఫ్యాప్టో నాయకత్వాన్ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళగిరిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నోటికి నల్లగుడ్డ కట్టుకుని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ భావ ప్రకటన స్వేచ్ఛను, అసమ్మతిని తెలిపే హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పోకడలకు ప్రభుత్వం స్వస్తి చెప్పకపోతే ఉద్యమం ఉప్పెనలా మారుతుందని హెచ్చరించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మంగళగిరి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు యు.రాజశేఖర్, బి.ఆదిలక్ష్మి, శివనాగేశ్వరరావు, పుష్పవతి, కోటిరెడ్డి, అన్నపూర్ణ, స్వర్యాలక్ష్మి పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

### అరెస్టులు హేయమైన చర్య



**చీరాల :** ఉపాధ్యాయ సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న చీరాల, జిల్లాలోని ఇతర ప్రాంతాల యుటియఫ్ నాయకులను అరెస్టు చేసి అడ్డుకోవడం హేయమైన చర్య అని యుటియఫ్ జిల్లా కార్యదర్శి సూరిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ వీరాంజనేయులు అన్నారు. యుటియఫ్ నాయకుల అక్రమ అరెస్టులు నిరసిస్తూ జులై 12 పట్టణంలో యుటియఫ్

(తరువాయి 20వ పేజీలో)

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: **టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న :** నేను మున్సిపల్ పాఠశాలలో ఎల్.ఎఫ్.ఎల్. హెచ్ఎంగా పనిచేస్తున్నాను. మొత్తం 32 సం॥ల సర్వీసు పూర్తి చేశాను. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటే...

1) నాకు పెన్షన్ + గ్రాట్యుటీ పూర్తిగా వస్తాయా?
2) రిటైర్మెంట్ నోటీసు ఏ అధికారికి పంపాలి? ఎన్ని నెలల ముందుగా పంపాలి.?
3) మెడికల్ సర్టిఫికెట్ ప్రైవేట్ డాక్టర్ ఇస్తే సరిపోతుందా?

**– వి.ఎస్.కరుణాకరన్, రేపల్లె, గుంటూరు జిల్లా**

**జవాబు :** 1) మీ ఆఖరి వేతనంలో సగం పెన్షన్‌గా నిర్ణయించ బడుతుంది. గ్రాట్యుటీ ఫార్ములా ప్రకారం పూర్తిగానే వస్తుంది.
2) మీరు ఉద్యోగ విరమణ చేసిన తేదీనుండి 3 నెలల ముందుగా నోటీసు పంపాలి. మున్సిపల్ ఆర్‌డి కి దరఖాస్తు పంపుకోవాలి.
3) ప్రభుత్వ డాక్టర్ వద్ద తీసుకోవాలి.

**ప్రశ్న :** నేను 1995లో అప్రెంటీస్‌గా నియమించబడినాను. ఏపి టెల్‌లో సెలవులు అప్‌డేట్ చేసే సందర్భంలో అప్రెంటీస్ సెలవు కాలంలో అర్ధజీతపు సెలవులు కొన సాగవని, వాటిని తగ్గిస్తామని అంటున్నారు. సమంజస మేనా? **– జి.ఎస్.ఆర్., అమర్తలూరు**

**జవాబు :** సమంజసం కాదు. జిఓ ఎంఎస్ నం.40 విద్య; తేది. 11.05.2006 ప్రకారం అప్రెంటీస్ టీచర్లకు కూడా మిగిలిన ఉపాధ్యాయుల మాదిరిగానే సెలవులు వర్తిస్తాయి.

**ప్రశ్న :** నేను ఎస్.జి.టి.గా పనిచేస్తున్నాను. ఎస్.ఏ. తెలుగు అర్హతలు కలిగియున్నాను. నాకు ఎస్.ఏ.తెలుగుగా పదోన్నతి ఇస్తారా?

**– ఎల్.మునీశ్వరయ్య, నెల్లూరు**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.15 విద్య; తేది.05.02.2017 ప్రకారం స్కూల్ అసిస్టెంట్ తెలుగు కు భాష పండితు లు తెలుగు వారికి మాత్రమే పదోన్నతి ఇస్తారు.

**ప్రశ్న :** వేసవి సెలవులలో జరిగిన జ్ఞానధార కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఇ.ఎల్.వస్తాయా?

**– కిషోర్‌కుమార్, ప్రొద్దుటూరు**

**జవాబు :** వస్తాయి. ఆర్‌సి నం.21/బిసి & టి/ఎస్ఇఆర్‌టి/2018 ఎస్ఇఆర్‌టి తేది.22.05.2018 ప్రకారం జ్ఞానధారలో పాల్గొన్నవారికి ఇ.ఎల్.జమ చేయ బడుతుంది.

**ప్రశ్న :** నేను 2006 డిఎస్‌సి ద్వారా స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)గా ఎంపికయ్యాను. ఎస్.ఎస్.సి. తర్వాత దూర విద్య ద్వారా డిగ్రీ చేశాను. డిపార్ట్‌మెంట టెస్ట్‌లు పాస్ అయ్యాను. నాకు 12 సం॥ల స్కేలు వస్తుందా?

**– వెన్నెలరెడ్డి**

**జవాబు :** వస్తుంది. జిఓ నం.30 విద్య; తేది.23.06.2010 ప్రకారం మీకు అర్హత ఉంది. ఓరియంటల్ డిగ్రీ వారికి మాత్రమే 10+2+3 నిబంధన వర్తిస్తుంది.

**ప్రశ్న :** 2001లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయిని డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్ కాలేదు. 6 మరియు 12 సం॥ల స్కేలు వచ్చే అవకాశం ఉందా?

**– జి.విద్యాసాగర్‌రెడ్డి, నిడదవోలు**

**జవాబు :** 2001లో పదోన్నతి పొందారు కాబట్టి 2009 నుండి 8 సం॥ల స్కేలు పొందవచ్చు. 12 సం॥ల స్కేలు పొందా లంటే తప్పనిసరిగా డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాసై వుండాలి.

**ప్రశ్న :** నేను 23.03.2018 ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత 19.07.2018న మెడికల్ బిల్లులు ఆన్‌లైన్‌లో పంపించాను. మార్చి 31లోపు మాత్రమే పంపించాలం టున్నారు. వాస్తమేనా?

**– పి.సుజాత, పాలకొల్లు**

**జవాబు :** వాస్తవం కాదు. డిశ్చార్జ్ అయిన 6 నెలలలోపు ప్రతి పాదనలు పంపుకోవచ్చు. అయినా మెడికల్ రీయింబర్స్ మెంట్ సౌకర్యం డిసెంబర్ 31వరకు పొడిగించారు. కాబట్టి మీకు ఎటువంటి ఇబ్బంది లేదు.

**ప్రశ్న :** గత నెల పత్రికలో డిగ్రీ మరియు టిటిసి కలిగి ఉన్న ఎస్‌జిటి ఉపాధ్యాయునికి 12 స్కేలు వస్తుందని వ్రాశాను. వివరణ ఇవ్వగలరు.

**–మన్నెం నాగేశ్వరరావు, గుంటూరు**

**జవాబు :** ఎస్‌జిటి 12 సం॥ల స్కేలు అంటే ఎల్ఎఫ్ఎల్ ప్రధా నోపాధ్యాయుల స్కేలు అవుతుంది. ఎల్ఎఫ్ఎల్ ప్రధా నోపాధ్యాయుని అర్హతలు ఎస్‌జిటి అర్హతలే అవుతాయి కాబట్టి జిల్లా పరిషత్ / మండల పరిషత్ / మున్సిపల్ పాఠశాలలో పనిచేసే ఎస్‌జిటిలకు ఎటువంటి అదనపు అర్హతలు లేకుండానే 12 సం॥ల స్కేలు ఇస్తారు. ★

## సవరణ

గత నెల (జులై) పత్రికలో పెన్షన్ లెక్కించే సూత్రం చివరి వేతనం $\times \frac{1}{2} \times \frac{50}{66}$ గా గమనించగలరు. **–సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

నాయకులు ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా సమస్యలపై పోరాడుతున్న వారిపై ఇలా కేసులు పెట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మహ్మద్ ఖాసీం, సురేష్, జానీబాషా, పిచ్చయ్య, చంద్రారెడ్డి, సుభాని, సాల్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల అరెస్టులు**



**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నాయకులను జులై 10న పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్లకు తరలించి నిర్బంధించారు. జిల్లా వ్యాప్తంగా 62మందిని అరెస్టు చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో జులై 11న విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మహాధర్నా చేపట్టారు. మహాధర్నాను భగ్నం చేసేందుకు ప్రభుత్వ కుట్రలో భాగంగా పోలీసులతో అక్రమ నిర్బంధం చేయించారు. తిరుపతి మంచాలవీధి నగరపాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ధనంజయనాయుడు, పట్నూలువీధి నగర పాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న బి.మునికృష్ణ నాయుడును పోలీసులు అదుపులోకి తీసుకుని ఈస్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డిని అదుపులోకి తీసుకుని ఆర్సీ పురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వడమాలపేట మండలం యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఆనంద్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. కొందరు టీచర్లు విధుల్లో ఉండగానే అరెస్టు చేశారు.

**ఉద్యమాలను ఆపలేరు**

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఉపాధ్యాయ సంఘాల నేతలు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు, అభద్రతా భావానికి అక్రమ నిర్బంధాలే నిలువెత్తు సాక్ష్యాలని విమర్శించారు. ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**అక్రమ అరెస్టులు దారుణం**

**రామచంద్రాపురం :** ఉపాధ్యాయ సంఘ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయటం దారుణమని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రెడ్డి, ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు రుక్మాంగద అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జులై 11న విజయవాడలో భారీ ర్యాలీ, మహాధర్నా కార్యక్రమాలను నిర్వహించ టానికి ఉపాధ్యాయులు తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే రామచంద్రాపురం పోలీసులు మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల నుంచి పలువురు ఉపాధ్యాయులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. దీంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు, సంఘ సభ్యులు రామచంద్రా పురం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు.



ఉపాధ్యాయులను అరెస్టు చేసినంతమాత్రాన పోరాటం ఆగదని హెచ్చరించారు. సిపిఎస్ రద్దుకు అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగేశ్వర నాయుడు, చంద్ర శేఖర్ నాయుడు, జగన్నాథం, నరసింహులు, వాసుదేవయ్య, సురేష్, చిన్నస్వామి, బాబురెడ్డి, మనోహర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, రవి, వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు.

**ఉపాధ్యాయుల నిర్బంధం**



**శ్రీకాళహస్తి :** టీచర్లపై ప్రభుత్వం దాష్టీకం ప్రదర్శించింది. సిపిఎస్ రద్దు కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో విజయవాడలో జులై 11న ర్యాలీ-మహాధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ధర్నాకు వెళ్తారనే కారణంతో శ్రీకాళహస్తి, వడమాల పేట, ఆర్సి పురంలలోని పాఠశాలల్లోకి ప్రవేశించి విధుల్లో ఉన్న టీచర్లను అరెస్టు చేయడం జరిగింది. ఈ వ్యవహారంపై టీచర్లు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. పలువురు టీచర్లకు నోటీసులు సైతం జారీ చేశారు. జిల్లాలోని తిరుపతిలో ఫ్యాప్టో నాయకులను, శ్రీకాళ హస్తిలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, సూర్యప్రకాష్, ఆర్సి పురంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రెడ్డి, సుబ్బిరాయుడు, వెంకటకృష్ణతో పాటు ఏడుగురిని, వడమాల పేటలో ప్రాథమిక పాఠశాల ఆనందరావు సహా జిల్లా వ్యాప్తంగా దాదాపు 62 మంది టీచర్లను అరెస్టు చేసినట్లు ఉపాధ్యాయ సంఘాలు తెలిపారు. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు.

### ఆందోళనలు చేస్తే అరెస్టులు చేస్తారా...?

**విఠపు బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ**

టీచర్లను అరెస్టులు చేస్తున్నారు. నాయకులను బెదిరిస్తున్నారు. విజయవాడకు వెళ్లబోం అని రాయించుకోవడం దారుణం. దుర్మార్గంగా ఉపాధ్యాయ సంఘాల కార్యాలయాలను పోలీసులు అదీనంలోకి తీసుకుంటున్నారు.

**కడప జిల్లా**

### నిర్బంధాల ద్వారా ఉద్యమాలను ఆపలేరు



**బద్వేలు అర్బన్ :** ఉపాధ్యాయుల ఉద్యమాలను అరెస్టుల ద్వారా నిర్బంధాల ద్వారా అణచాలని చూస్తే పాలకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ హెచ్చరించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించా లని కోరుతూ విజయవాడకు తరలివెళ్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో పిలుపుమేరకు జులై 11న చెన్నకేశం పల్లె ఉన్నత పాఠశాల ఆవరణలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు విజయ వాడకు వెళ్తుంటే ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు పిలిపించి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ఉద్యమాలను అణచివేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు శశిధర్‌కుమార్, బద్వేలు మండల అధ్యక్ష, కార్యదర్శులు తిరుపాల్ రెడ్డి, గురుప్రసాద్, ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు రామ సుబ్బయ్య, సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు గంగయ్య, యుటియఫ్ బి.మఠం మండల అధ్యక్షులు మునియేగేంద్ర, నాయకులు శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్, వరలక్ష్మి పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### ఉపాధ్యాయ సంఘ నేతల అరెస్టులు



**డోన్ :** ఫ్యాప్టో జులై 11న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి హాజరవుతున్న ఫ్యాప్టో నేతలు షన్ముర్తి, యుటియఫ్ రాష్ట్ర మాజీ గౌరవాధ్యక్షులు నరసింహుడులను జులై 10న డోన్ పోలీసులు సాయంత్రం అరెస్ట్ చేశారు. ఉపాధ్యాయులు స్టేషన్ ముందు బైఠాయించి ఉపాధ్యాయ సంఘాల నేతల అక్రమ అరెస్టులను నిరశిస్తూ పోలీస్ స్టేషన్‌ముందు బైటాయించారు. ఫ్యాప్టో తాలూకా అధ్యక్షులు రామచంద్రుడు, యుటియఫ్ నేతలు లక్ష్మయ్య, ఎన్ఎస బాబు, లక్ష్మికాంతరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మాణిక్యంశెట్టి, ప్రసాద్ రెడ్డి, లతీఫ్, బొజ్జన్న, సంజీవరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఫ్యాప్టో నేతలు జానకీరాముడు, ప్యాపిలి రాంప్రసాద్, రమణ, శివప్రసాద్, మద్దిలేటి, దేవేంద్రప్ప, పరమేష్ తదితరులు ఆందోళన కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

## స్పెషల్ డిఎస్‌సి ఉత్తర్వులతో విజయవంతం

ఏజెన్సీలో ప్రభుత్వ ఉత్తర్వులు 3కి వ్యతిరేకంగా డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న మైదానప్రాంత ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరుతూ యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖా ధికారి కార్యాలయం వద్ద జూన్ 18న ప్రారంభించిన రిలే నిరాహార దీక్షలు జులై 18వరకు 31 రోజులు నిర్వహించబడినవి. టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మూడు దఫాలు శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలియజేశారు. 25 రోజుల నిరాహారదీక్షల అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి చర్చలకు ఆహ్వానించి 12మందిని పాఠశాల విద్యా సంచాలకుల వారి అనుమతితో రిలీవ్ చేస్తామని చెప్పడం జులై 12వ తేదీన రిలీవ్ ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మరియు యుటియఫ్ రాష్ట్ర కమిటీ నిరంతర ప్రాతినిధ్యాలతో ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ఖాళీలలతో కలిపి ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించమని జిల్లా కలెక్టర్ వారిని ఆదేశిస్తూ ఉ త్తర్వులిచ్చారు.

జులై 18వ తేదీన జిల్లా కలెక్టర్ వారితో జరిగిన చర్చలలో సానుకూలం కావడంతో నిరాహారదీక్షలను ఆర్‌యస్‌ఆర్, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ సమక్షంలో విరమించడం జరిగింది.

## ఆర్.ఎస్.ఆర్. పశువుల్లంక పర్యటన

పడవ ప్రమాద బారినపడ్డ విద్యార్థుల మృతదేహాల వెలికితీతను పర్యవేక్షించడానికి, బాధిత కుటుంబాలకు ఓదార్పు నీయడానికి జులై 15న ఎమ్మెల్సీ రాము సూర్యారావు తూర్పు గోదావరి జిల్లాలోని ఐ.పోలవరం మండలంలో పర్యటిం చారు. ఆయనతోపాటు యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సత్యనారాయణ, ఐ.పోల వరం, ముమ్మిడివరం శాఖల బాధ్యులు ఆర్.అప్పలస్వామి, శాస్త్రి, జి.సూర్యచంద్రరావు, టి.దుర్గాప్రసాద్, యస్.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### సిపిఎస్ పోరుయాత్రను విజయవంతం చేయండి





కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దును డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పోరుయాత్రలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో జరిగే 'సిపిఎస్ పోరు యాత్ర'ను సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరై విజయ వంతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు. జులై 15న శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ కార్యాలయంలో జిల్లా విస్తృత కార్యవర్గం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ జులై 3వ వారంలో శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుండి సిపిఎస్ పోరుయాత్ర ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుందన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి ప్రసంగిస్తూ సిపిఎస్ పోరాటంలో మహిళలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు సంతాప తీర్మానంను ప్రవేశ పెట్టారు. జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ యండ ఉమాశంకర్, కో-కన్వీనర్స్ గొండు నారాయణ రావు, ఎన్.రత్నకుమార్‌లు సిపిఎస్ యాత్ర విజయవంతం చేసేందుకు చేసిన కార్యాచరణ చర్చలలో పాల్గొన్నారు.

సమావేశంలో యుటియఫ్ నాయకులు, సిపిఎస్ జిల్లా నాయకులు ఆరిక భాస్కరరావు, కె.వి.శ్రీరామమూర్తి, ఎల్.బాబూరావు, పి.వాసు, జి.శారద, హెచ్.అన్నాజీరావు, కె.గౌరినాయుడు, జి.సురేష్, శ్రీనివాస్, టి.వైకుంఠరావు, పి.మురళి, పి.కృష్ణారావు, కె.శ్రీహరి, ఆర్.జగదీష్, డి.గణపతి, బి.పురుషోత్తం, కె.దిలీప్‌కుమార్, పి.కుమార స్వామి, ఎం.గణేష్, ఎల్.శ్రీనివాసరావు, పి.చంద్రమౌళి, ఎన్.రవి తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

### సిపిఎస్ రద్దుకు పోరుయాత్ర



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుకోసం యుటియఫ్ ఆధ్వర్యంలో జులై 30 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సిపిఎస్ పోరు యాత్ర జయప్రదం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము పిలుపునిచ్చారు. జులై 15న సిఐటియు కార్యాలయంలో జరిగిన సిపిఎస్ జిల్లా సబ్-కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ సిపిఎస్ పోరు యాత్రలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. శ్రీకాకుళం నుండి ప్రారంభమయ్యే పోరుయాత్ర విజయనగరం, విశాఖపట్నం మీదుగా సాగుతుందని తెలిపారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వై.ఎ.ఆర్.కె.ప్రసాద్, సిపిఎస్ సబ్ కమిటీ జిల్లా కన్వీనర్ జాకీర్ అలీ మాట్లాడుతూ రూట్ మ్యాప్‌ను వివరించారు. జిల్లా అధ్యక్షులు కె.కె.జాజులు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దయ్యే వరకు యుటియఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. సంఘాలకు అతీతంగా సిపిఎస్, ఓపిఎస్ ఉపాధ్యాయులందరూ విశాల ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.రామకొండారావు, అసోసియేట్ అధ్యక్షులు ఎస్.పద్మ, ఎస్.నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గం, జిల్లా సబ్ కమిటీ సభ్యులు వివిధ మండలాల నుండి యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**తూర్పుగోదావరి జిల్లా**

### ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు

స్టడీసర్కిల్స్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఫ్యాప్టో ధర్నాను జయప్రదం చేయాలని, సిపిఎస్ జాతాలను విజయవంతం చేయాలని జులై 9,12,21 తేదీలలో జరిగిన ప్రాంతీయ కార్యవర్గ సమావేశంలో తీర్మానించాయి. రామచంద్రాపురం, రాజమండ్రి, కాకినాడ, తుని, జగ్గంపేట, అమలాపురంలో ప్రాంతీయ సమావేశాలు జరిగాయి. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అరుణకుమారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.వి.రాఘవులు టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### క్విట్ సిపిఎస్ జాతాలను విజయవంతం చేయాలి



జులై 15న జరిగిన కృష్ణాజిల్లా యుటియఫ్ విస్తృత కార్యవర్గ సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం ప్రభుత్వం అసెంబ్లీలో రద్దు తీర్మానం చేసేలా రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం-చిత్తూరు-అనంతపురం నుంచి జులై 30 నుంచి ఆగస్టు

10 వరకు క్విట్ సిపిఎస్ జాతాలు బయలుదేరుతాయని, ఆగస్టు 11వ తేదీన విజయవాడలో ర్యాలీ–బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న 6 నెలల కాలంలో సిపిఎస్ రద్దుకోసం మనమందరం ప్రభుత్వం మీద ఒత్తిడి వచ్చేవిధంగా ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వరరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. క్విట్ సిపిఎస్ జాతా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ సిపిఎస్ జిల్లా కన్వీనర్ కె.యల్.శ్రీనాథ్ మాట్లాడుతూ ఆగస్టు 9,10 తేదీలలో క్విట్ సిపిఎస్ జాతాలు మన జిల్లాకు వస్తాయని, ఈ జాతాలను సిపిఎస్ ఉపాధ్యాయులుగా మనమందరం విజయవంతం చేయాలని, అలాగే ఆగస్టు 11వ తేదీన విజయవాడలో ర్యాలీ–బహిరంగ సభ, సెప్టెంబర్ 1వ తేదీన జిల్లా కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమంనకు 10వేలమంది హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా సహాధ్యక్షులు కె.భగిరథీ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### సిపిఎస్ రద్దు చేయాలి – యుటియఫ్ డిమాండ్



రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే సిపిఎస్‌ను రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి డిమాండ్ చేశారు. నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన యుటియఫ్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేస్తే ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకపోగా రూ.700 కోట్లు మిగులుతుందని, ఆర్థిక లోటు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం యేటా 700 రూపాయలు ఎందుకు భరించాలని ప్రశ్నించారు.

జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య మాట్లాడుతూ త్వరలో సిపిఎస్ రద్దు కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు సైతం సిద్ధంకావాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వర రావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ ఈ నెల చివరి వారంలో ఫ్యాప్టో పక్షాన రాష్ట్రమంతా జాతా జరుగుతుందని, ప్రతి కేంద్రంలో వందలాది ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని విస్తృత, వినూత్న కార్యక్రమాలతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, సహాధ్యక్షులు వి.రమాదేవి, రాజశేఖర్, కోశాధికారి వి.వి.శేషులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరి, టి.వాసుదేవరావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఎస్ సబ్ కమిటీ సభ్యులు రెండువందలమంది పాల్గొన్నారు.

### విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమం తీవ్రతరం



విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతర మౌతుందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ హెచ్చరించారు. కడపలోని స్థానిక సిఎస్ఐ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.విజయకుమార్ అధ్యక్షతన జులై 15న జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా లక్ష్మిరాజ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అయినా విద్యారంగ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఆరోపించారు. రూ.398/– స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరులో తీవ్రజాప్యం జరుగుతున్నదని, ప్రభుత్వం పట్ల అన్ని వివరాలు ఉన్నా పదేపదే సేకరిస్తూ కాలయాపన చేయడం తగదన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయ కుమార్, ఎస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమికోన్నత పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, అందులో భాగంగానే పని సర్దుబాటు పేరుతో ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలల్లో నియమిస్తున్నదని ఆరోపించారు. సిపిఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించబోయే జాతాను జిల్లాలో 3 రోజులపాటు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కడప జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి. మహేష్‌బాబు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు పి.చంద్రశేఖర్, ట్రెజరర్ బి.హరిప్రసాద్, కార్యదర్శులు జి.ప్రేమ్‌కుమార్, నాగార్జునరెడ్డి, చెంగల్‌రాజు, వై.రవికుమార్, రమణ, మస్తానయ్య, లోకేశ్వరరెడ్డి, సి.శ్రీనువాసులు, రామాంజనేయులు, రాజారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### సిపిఎస్ రద్దుకు పోరుయాత్ర

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకోసం పోరుబాట చేపట్టాలనని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ పిలుపునిచ్చారు. జులై 15న స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు ఇప్పటికే ఫ్యాప్టో నేతలతో కలిసి పోరుయాత్ర చేపట్టామన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్‌వివి రమణయ్యలు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాటాలు సాగించాలన్నారు. సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభాకర్, నాగేంద్రబాబు, లింగమయ్య, రమేష్, వీర ఓబులు, ఇమామ్, రామప్ప, అనిల్‌కుమార్, దేవేంద్రమ్మ, సరళ, సాయినాథ్‌బాబు, రామాంజనేయులు, మధు, మారుతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు పంపిణీ చేయాలి



**కాశీబుగ్గ :** విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్‌లు పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర అన్నారు. జులై 25న పలాస మండలం ఉన్నత పాఠశాలల్లో పర్యటించి విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులను మినహాయించాలని, డిఎస్‌సిలో 23వేల పోస్టులు భర్తీ చేయాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్‌వి చలం, పలాస మండల అధ్యక్ష, కార్యదర్శులు తుంగాన తిరుపతి రావు, కె.రమేష్, బత్తిన ఓంకార్, కె.రవీంద్ర, శశధరవర్మ, దువ్వాడ జనార్ధన, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### పాఠాలే చెప్పాలా? యాప్‌లో అప్‌లోడే చేయాలా...?



**ఆకివీడు :** ఆకివీడు కార్యకర్తలను, ఉపాధ్యాయులను చైతన్య పరిచేందుకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఆకివీడు పర్యటనకు వచ్చి పిఎల్‌ఎస్‌జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యల నివేదన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఇప్పటివరకూ ఉపాధ్యాయులు ప్రతీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకు వెళ్తున్నామని అయినా విద్యాశాఖ ఎప్పటికప్పుడు కొత్త కొత్త విధానాలను ప్రవేశపెట్టి ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు పాఠాలే చెప్పాలా... యాప్‌లను అప్‌లోడ్ చేయాలా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

విద్యాశాఖ ఇప్పటివరకూ 50శాతం కూడా పాఠ్య పుస్తకాలు పంపలేదని ఈలోగా యాప్‌లను తయారుచేసేసి ఏ పిల్లవాడికి ఏ సబ్జెక్ట్ ఎన్ని పాఠ్యపుస్తకాలు ఇచ్చారు లాంటి గడులు పూర్తి చేయటానికే సమయం సరిపోతుందని, ఇదే కాకుండా అదే విషయాన్ని కాగితాల రూపంలో కూడా రికార్డు చేయవలసిన పరిస్థితి ఉందని, ఇలాంటి పరిస్థితులలో ఉపాధ్యాయుడు పాఠాలు ఎప్పుడు చెప్పాలి అని ప్రశ్నించారు. చాలా పాఠశాలలో జూన్ నెలలో ఉపాధ్యాయులు రిటైర్ అయ్యాయరని, చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరని విద్యాశాఖ ఇలాంటి విషయాలను కూడా దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని అన్నారు.

పండితుల, పిఇటిల అప్‌గ్రేడేషన్, సిపిఎస్ రద్దు లాంటి సమస్యల గురించి విజయవాడలో జరగనున్న ర్యాలీకి రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉపాధ్యాయుడు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాకర్ల రాజరాజేశ్వరి, యుటియఫ్ మండల కార్యకర్తలు, పాఠశాల అధ్యా పకులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### ఎయిడెడ్ సర్‌ప్లస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ పోస్టులలో నియమించాలి



ఎయిడెడ్ పాఠశాలల్లో సర్‌ప్లస్ ఉపాధ్యాయుల పేరుతో ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాల నుండి రిలీవ్ చేసిన ఉపాధ్యాయులను తక్షణం రెగ్యులర్ పోస్టులలో నియమించాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా కార్యాలయం లో సర్‌ప్లస్ ఉపాధ్యాయుల సమావేశం జులై 19న జరిగింది. ఈ సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పోస్టులు నింపకుండా ఎయిడెడ్ సంస్థలను మూసివేసే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ఉపాధ్యాయులను మానసిక వేదింపులకు గురి చేయడం తగదని తెలిపారు. మాజీ ఎన్‌జిఓ జిల్లా నాయకులు వి.సీతారామశాస్త్రి మాట్లాడుతూ మొదటి నుంచి ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా సంస్థల ఎడల నిర్లక్ష్యం వహిస్తున్నదని తెలిపారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో

యుటియఫ్ ఎప్పుడూ అగ్రబాగాన వుంటుందని, భవిష్యత్‌లో సర్‌ప్లస్ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో అవసరమైతే జిల్లా విద్యాశాఖా కార్యాలయం ముందు పోరాటానికి పిలుపునిస్తామని చెప్పారు. జిల్లా కార్యదర్శి పిఐ పాల్‌రాజు మాట్లాడుతూ ఎయిడెడ్ విద్యా సంస్థలను నిలబెట్టుకోవడం కోసం పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.వి. జగదీష్‌కుమార్, ఎయిడెడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం



ఫ్యాప్టో ఆధ్వర్యంలో క్విట్ సిపిఎస్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా జులై 30 నుండి ఆగస్టు 10వ తేదీ వరకు "జాతా"లు జరుగుతాయి. రాష్ట్రంలో సిపిఎస్ విధానం రద్దుకోసం ఫ్యాప్టో ఈ జాతాలు నిర్వహి స్తుందని, జాతా అనంతరం ఆగస్టు 11వ తేదీన విజయవాడలో భారీ ర్యాలీ-బహిరంగ సభ నిర్వహిస్తున్నామని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి తెలిపారు.

యుటియఫ్ నెల్లూరు జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం జులై 26న జిల్లా అధ్యక్షులు ఎం. మస్తానయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా 1,86,000మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం వల్ల పెన్షన్ గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు చెప్పుకొని ఉద్యోగులకు వారి కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని రాష్ట్ర వ్యాపితంగా అనేక పోరాటాలు జరుగు చున్నప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, వందలకోట్ల రూపాయలు షేర్ మార్కెట్లో పెట్టి ఉద్యోగుల భవిష్యత్ అంధకారంగా మార్చాయని అన్నారు. ఈ పథకాన్ని రద్దు చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర వ్యాప్తంగా జాతాను నిర్వహించడంతోపాటు సెప్టెంబర్ 1వ తేదీన మాస్ క్యాజువల్ లీవ్ పెట్టి అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముట్టడి చేపడుతున్నట్లు ప్రకటించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ జాతాలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, సీనియర్ నాయకులు డి.గోపాల్ మరియు సిపిఎస్ (యుటియఫ్) జిల్లా కన్వీనర్ పి.మాధవ రావు, కో-కన్వీనర్లు టి.విశ్వనాథ్, ప్రసాద్ మరియు జిల్లాలోని యుటియఫ్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### ప్రాంతీయ కార్యవర్గ సమావేశం




**డోను పట్టణం :** కర్నూల్ జిల్లా డోను పట్టణంలో యుటియఫ్ డోను డివజన్ స్థాయి ప్రాంతీయ కార్యవర్గ సమావేశం 15.07.2018 జరిగింది. ఈ సమావేశనికి అధ్యక్షులు గా యుటియఫ్ కర్నూల్ జిల్లా కార్యదర్శి సుబ్బా రెడ్డి గారు వ్యవహరించారు.

సిపియస్ కమిటీ కి సంబంధించి డోను తాలుకా కన్వీనర్ చిన్నప్ప రెడ్డి సమావేశ వివరాలు చెబుతూ సిపియస్ రద్దుకై యుటియఫ్ తీసుకున్న కార్యక్రమం జయప్రదం కావడానికి చేయాల్సిన కర్తవ్యాన్ని గురించి వివరించారు. కార్యక్రమంలో యుటియఫ్ ప్యాపిలి మండలం ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి సి పి యస్ రద్దుకై యుటియఫ్ పోరుయాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సి పి యస్ జీపు జాతా కార్యక్రమం లో ప్రతి ఒక్క సిపియస్ ఉద్యోగ ఉపాధ్యాయుడు పాల్గొని జీపు జాతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సింది గా కోరారు.

కార్యక్రమంలో డోను ప్రధాన కార్యదర్శి ఎన్ ఎస్ బాబు, ప్రసాద్ రెడ్డి, సురేంద్ర,అంబేడ్కర్,హుస్సేన్ బాషా,రాజ కుల్లాయప్ప, రఘు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం తగదు




**గోనెగండ్ల :** నూతన విధానాల పేరుతో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడం తగదని యుటియఫ్ నాయకుడు రాఘవేంద్రశెట్టి విమర్శిం చారు. జులై 8న గోనెగండ్ల బస్టాండు పాఠశాలలో యుటియఫ్ ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ రెండు రకాల యాప్‌లను ఉపయోగించి పిల్లల, పాఠ్య పుస్తకాలు, ఉపాధ్యాయుల వివరాలు అప్‌లోడ్ చేసేందుకే సమయ మంతా వృధా అవుతోందన్నారు. ఈ విధానం వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతోందని వెల్లడించారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కల్గించాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, జిక్రియా, వేణు, లక్ష్మన్న, నజీర్, ఆనంద్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**శ్రీకాకుళం జిల్లా**

### సమస్యల పరిష్కారానికై యుటియఫ్‌తో డిఇఓ చర్చలు

ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాం యుటియఫ్ ప్రతినిధులతో జులై 5న డిఇఓ కార్యాలయంలో చర్చలు జరిపారు.

పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సత్వరం అందించాలని, ఏంటిసి డెంట్స్ వెరిఫికేషన్ పూర్తికాని ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్స్ ఉత్తర్వులు ఇవ్వాలని, వంగర ఎంఇఓ అవినీతి అక్రమాలపై చర్యలు చేపట్టాలని, 2012 డిఎస్‌సి ఉపాధ్యాయులందరికీ నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులకు అందుబాటులో వుండాలని, పెండింగ్‌లో నున్న మెడికల్ రీయింబర్స్‌మెంట్, రెగ్యులరైజేషన్ తదితర సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్ర, నాయకులు రవికుమార్‌లు డిఇఓని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరానికి డిఇఓ చర్యలు చేపడతామని ధర్నా విరమించాలని కోరగా జులై 14న తలపెట్టిన ధర్నాను వాయిదా వేసినట్లు యుటియఫ్ ప్రతినిధులు తెలిపారు.

**గుంటూరు జిల్లా**

### సర్దుబాటు ఉత్తర్వులు రద్దు చేయాలి



పాఠశాలలు ప్రారంభించి, అడ్మిషన్లు జరుగుతున్న సందర్భంలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని, కనుక సర్దుబాటు ఉత్తర్వులను రద్దుచేసి, విద్యా వాలంటీర్లను నియమించాలని యుటియఫ్ జిల్లా డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మీద డిఇఓని కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఉపాధ్యాయుల సర్దుబాటులో నిబంధనలకు భిన్నంగా జరిగాయని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సర్దుబాటు చేయడం వల్ల, ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలకు డిప్యుటేషన్‌పై పనిచేసే పాఠశాలకు న్యాయం జరిగే అవకాశం లేదని తెలిపారు. సర్దుబాటు ప్రక్రియవల్ల అనేక పాఠశాలల్లో అడ్మిషన్స్‌పై ప్రభావం చూపుతుందని తెలిపారు.

విద్యా వాలంటీర్లను నియమించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు జి.శివపూర్ణయ్య, ఎం.కళాధర్, పిఐ పాల్‌రాజు తదితరలు ఉన్నారు.

**నెల్లూరు జిల్లా**

### విద్యా - ఉపాధ్యాయ సమస్యలపై డిఇఓకు ప్రాతినిధ్యం



జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలపై జులై 18న యుటియఫ్ జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖారికి ప్రాతినిధ్యం చేసింది. రూ.50,800/- ఇన్‌కంటాక్స్ మొత్తాన్ని గల్లంతు చేసి అడిగిన ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న విడవలూరు ఎంఇఓపై తగు చర్యలు తీసుకోవాలని, కావలికి చెందిన నలుగురు ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఎస్ఏపిపి-2 వేత స్థిరీకరణ చేయాలని, 2008 డిఎస్‌సి ఉపాధ్యాయుల పే ఫిక్సేషన్‌కు చర్యలు చేపట్టాలని, పునాది కార్యక్రమంలో ఒకే రోజు ఒకే పాఠం అనేది సవరించాలని కోరారు.

మోడేగుంట పాఠశాల డెప్యుటేషన్ జెడ్‌పిహెచ్‌ఎస్ మేనకూరు ఉపాధ్యాయుల సమస్య, ఆంగ్ల ఉపాధ్యాయుల సమస్య, ఎస్ఆర్ పురం ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెండ్ కాలం, ఎస్.పేట ఎంఇఓ ఇన్‌చార్జి, గండిపాళెం హెచ్ఎం, ఎఫ్ఏసి అలవెన్స్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు తదితర సమస్యలపై డిఇఓ సానుకూలంగా స్పందించారు. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**కర్నూలు జిల్లా**

### ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించాలి



**చాగలమర్రి :** మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని యుటియఫ్ మండల సంఘ అధ్యక్షులు డెన్నీ జాన్సన్ కోరారు. జులై 21న స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఎంఇఓ

అనురాధను వారు కలిసి వినతి పత్రంను అందజేశారు. అనంతరం జాన్సన్ మాట్లాడుతూ కొంతకాలంగా ఉపాధ్యాయుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలను సమర్పించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి బెన్నయ్య పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### మున్సిపల్ పదోన్నతులలో మహిళా ఉపాధ్యాయురాలిని బాలికల ఉన్నత పాఠశాలకే కేటాయించాలి

జులై 13న జరిగిన మున్సిపల్ వ్యాయామ పదోన్నతులలో ఫిజికల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన మహిళా ఉపాధ్యాయినిని ప్రభుత్వ ఉత్తర్వులు నియమ నిబంధనల మేరకు బాలికల ఉన్నత పాఠశాలలోనే నియమిస్తూ సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు అనంతపురం కార్పోరేషన్ యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాసులు, శేషులు డిమాండ్ చేశారు.

మున్సిపల్ ప్రాంతీయ సంచాలకులు రవీంద్రబాబుతో రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పదోన్నతులలో అనంతపురం జిల్లాలో 15మందికి పిఇటి నుంచి పిడిలుగా పదోన్నతులు ఇవ్వడము జరిగింది. అయితే ఆ పదోన్నతులలో ఇద్దరు పురుషులను గుంతకల్లులోని సరోజినీ నాయుడు మున్సిపల్ బాలికలు ఉన్నత పాఠశాలకు నియమించారు. మహిళలు ఉన్నప్పటికి, వారిని నియమించకుండా పురుషులను బాలికల ఉన్నత పాఠశాలకు నియమించారు. కావున సవరణ ఉత్తర్వులు ఇస్తూ మహిళను బాలికల ఉన్నత పాఠశాలకు నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య మాట్లాడుతూ సవరణ ఉత్తర్వులు ఇవ్వకపోతే ఈ విషయాన్ని డిఎంఏ అమరావతి వారి దృష్టికి తీసుకెళ్ళి నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని అందుకు ప్రాంతీయ సంచాలకుల వారే బాధ్యత వహించవలసి వుంటుందని తెలిపారు.

### మండల సమస్యలు పరిష్కరించాలని, జూన్ నెల జీతాలు చెల్లించాలని వినతి పత్రము



అనంతపురం జిల్లా కనగానపల్లి మండల ఉపాధ్యాయులు జూన్ నెల జీతాలు జులై 7వ తేదీ వచ్చినా చెల్లించలేదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్యలు, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిలాన్, ఓబులేస్‌లు, వెంకట్రాముడు, రమేష్‌లతో కలిసి డిఇఓకు వినతిపత్రం ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ కనగానపల్లి మండల విద్యాశాఖాధికారి మండల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యము వహిస్తున్నారని, జీతాలు జమ కాలేదని, డిఏ అరియర్స్ బిల్లు చేయలేదని, ప్రధానోపాధ్యాయుల సమావేశాలు పెట్టడం లేదని, మండంలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయున్ని పాఠశాలకు వెళ్ళనివ్వకుండా ఎంఆర్‌సి వద్దే బిల్స్ చేయడానికని వుంచుకుంటున్నారని, ఎంఇఓ మీద తగిన చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని డిఇఓకి తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, ఆడిట్ కన్వీనర్ సాయినాధ్ బాబులు మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో మండల ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యము, అలాగే యుటియఫ్ మండలశాఖ తరపున వ్రాతపూర్వక ఫిర్యాదు, ప్రాతినిధ్యం చేసినా ఎంఇఓ స్పందించడం లేదని, నిర్లక్ష్యముగా వ్యవహరిస్తున్నారని, తక్షణ సమస్య జూన్ నెల జీతాలు వారంలోగా చెల్లించకపోతే డిఇఓ కార్యాలయాన్ని దిగ్భంధిస్తామని డిఇఓకి తెలిపారు.

మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిలాన్, ఓబులేసు, గౌరవాధ్యక్షులు వెంకట్రాముడు, కోశాధికారి రమేష్ ఇతర సంఘాల నాయకులు డిఇఓని కలసిన వారిలో వున్నారు. వెంటనే డిఇఓ స్పందించి డిప్యూటి డిఇఓని నియమించి, విచారించి నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించడమైనది.

**అనంతపురం జిల్లా**

### 30 నుంచి 'క్విట్ సిపిఎస్' జాతా



ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి రాష్ట్ర వ్యాప్త 'క్విట్ సిపిఎస్' జాతా నిర్వహిస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. జులై 22న స్థానిక ఉపాధ్యాయ భవనంలో జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి జాతా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల నుంచి జాతా ప్రారంభమవుతుం దన్నారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 10 వరకు జాతా, ఆగస్టు 11న విజయవాడలో భారీర్యాలీ-బహిరంగసభ ఉంటుందన్నారు.

సిపిఎస్ ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు మాస్ క్యాజువల్ లీవ్ పెట్టి కలెక్టరేట్ల వద్ద పికెటింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, నాయకులు రఘురామిరెడ్డి, జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వెంకటరెడ్డి, కో-చైర్మన్లు ఎస్.వి.వి.రమణయ్య (యుటియఫ్), రామన్న, జార్జి, డిప్యూటి సెక్రటరీ జనరల్స్ వెంకటేశులు, మొరార్జీయాదవ్, కోశాధికారి ఎర్రిస్వామి, కులశేఖర్‌రెడ్డి, నరసింహులు, మహమ్మద్ రఫి, అశోక్‌కుమార్, రాజ శేఖర్, రామాంజనేయులు, ఓబులేసు, శంకరమూర్తి, వెంకటరత్నం, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# క్విట్ సిపిఎస్ సన్నాహక సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### క్విట్ సిపిఎస్‌ను విజయవంతం చేయండి



**నరసన్నపేట :** సిపిఎస్ విధానం రద్దు చేసేవరకు ఐక్యంగా పోరాడాలని ఫ్యాప్టో నాయకులు టెంక చలపతిరావు, చౌదరి రవీంద్ర అన్నారు. జులై 26న స్థానిక ఎమ్మార్సీలో ఫ్యాప్టో సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 30న ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు నిర్వహించనున్న జీపుజాతాను విజయవంతం చేయాలన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 8న క్విట్ సిపిఎస్ పేరుతో రాజధానిని ముట్టడిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బి.శ్రీరామ మూర్తి, తండ్యాల జనార్ధనరావు, బి.కేశవరావు, నాయుడు, శ్రీనివాస రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

### 30 నుంచి 'క్విట్ సిపిఎస్' జాతా




**అర్బన్ :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు డిమాండ్‌తో ఈ నెల 30 నుంచి ఆగస్టు 10వ తేదీవరకు 'క్విట్ సిపిఎస్' జాతాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఫ్యాప్టో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ మినిస్టీరియల్ సిబ్బంది సంఘం భవనం జులై 23న నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయమని చేపడుతున్న క్విట్ సిపిఎస్ జాతాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆగస్టు 11న విజయవాడలో ర్యాలీ–బహిరంగ సభ నిర్వహిస్తా మన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు సాబ్జీ, ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.శేషగిరి, కో–చైర్మనులు టి.సన్యాసిరాజు, బుఖారీబాబు, సెక్రటరీ జనరల్ ఈశ్వరరావు, వివిధ సంఘాల ప్రతినిధులు జేసీ రాజు, డి.శ్యాం, శ్రీనివాసరావు, డి.రాము, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయకపోతే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**రామభద్రపురం :** తక్షణం సిపిఎస్ విధానం రద్దు చేయకపోతే ప్రభుత్వానికి గుణపాఠం చెప్పకతప్పదని ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు కె.శేషగిరి హెచ్చరించారు. స్థానిక ఉన్నత పాఠశాలల్లో జులై 25న నిర్వహించిన ఫ్యాప్టో జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో లక్షా 86వేలమంది ఉద్యోగులు సిపిఎస్ సమస్యతో అవస్థలు పడుతున్నా, ఎన్ని పోరాటాలు చేస్తున్నా కనీసం పట్టించు కోకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా ఈ నెల 30 నుంచి క్విట్ సిపిఎస్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా జీపుజాతా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఆగస్టు 1,2 తేదీల్లో పార్వతీపురం నుంచి కొత్తవలస వరకు జీపుజాతా కొనసాగుతుందని వివరించారు. 11వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1న సిపిఎస్ విద్రోహ దినంగా పాటించి అన్ని జిల్లా కలెక్టరేట్‌లను ముట్ట డించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.శంకరరావు, ఫ్యాప్టో నాయకులు ప్రసన్నకుమార్, చంటి, రామారావు, కేశవరావు, శశిభూషణరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

### క్విట్ సిపిఎస్ పోరు జాతాకు సిద్ధంకండి




క్విట్ సిపిఎస్ పోరు జాతాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు సిహెచ్.సుధీర్‌బాబు, షేక్ సాబ్జీ, సిహెచ్. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జులై 24న స్థానిక ప్రకాశరావుపేట పాఠశాలలో ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.వెంకపతిరాజు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర జెఏసి సెక్రటరీ జనరల్ సిహెచ్.సుధీర్‌బాబు మాట్లాడుతూ సిపిఎస్ అమల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ దోషులేనన్నారు. సిపిఎస్ రద్దును ఫ్యాప్టో కృతనిశ్చయంతో వుందన్నారు. జులై 30న శ్రీకాకుళంలో ప్రారంభమయ్యే క్విట్ సిపిఎస్ పోరు జాతా వాహనం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పర్యటించి, ఆగస్టు 3 నాటికి విశాఖ చేరుకుంటుందన్నారు. విశాఖ జిల్లాల్లో ఆగస్టు 3,4,5 తేదీల్లో జరిగే సిపిఎస్ పోరుజాతాలో ఉపాధ్యాయులతో పాటు ఉద్యోగులు హాజరై సహకరించాలని కోరారు.

రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు పోరాటంలో వున్న ఉపా ధ్యాయులంతా ఫ్యాప్టో నాయకత్వాన జరిగే సిపిఎస్ పోరుజాతాలో పాల్గొనాలని కోరారు. ప్రస్తుతం దేశంలో పశ్చిమబెంగాల్‌లో తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలనూ సిపిఎస్ అమల్లో ఉందని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్దరించే తొలి

రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ కావాలన్నారు. రాష్ట్రంలోని 1,86,000 మంది సిపిఎస్ కింద వున్నారనీ, ఇందులో 96వేలమంది కేవలం టీచర్లే వున్నారన్నారు.

రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు చందోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్విట్ సిపిఎస్ పోరుజాతా ఆగస్టు 11 నాటికి విజయవాడకు చేరుకుంటుందనీ, ఆ రోజు భారీ ర్యాలీ-బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడిస్తామన్నారు. సమావేశంలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ కె.కె. జాజులు, కార్యవర్గ సభ్యులు ఇ.పైడిరాజు, ఎం.జె.సేవియర్, జి.మధు, ఏవిహెచ్ శాస్త్రి, టివిఎస్ ప్రసాదరావు, ఎన్వీ లలిత్ కుమార్, వై.ఆర్.కె.ప్రసాద్, కె.శ్యామ్యూల్, ఏ.ధర్మేందర్‌రెడ్డి, ఆర్వీ వీరభద్రరావు, వై.సుధాకర్, వై.దయానంద్, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**సిపిఎస్ జాతా విజయవంతానికి జిల్లా విస్తృత సమావేశం**



ఫ్యాప్టో కార్యాచరణ 'క్విట్ సిపిఎస్' జాతాకు సన్నాహకంగా జూన్ 29న కాకినాడ యుటియఫ్ హోమ్ నందు జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు అధ్యక్షతన జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ జాతాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులను, ఉద్యోగులను సమీకరించి పాలకుల మైండ్‌సెట్ మారే రీతిలో జరగాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 6,7,8 తేదీలలో జరిగే జాతాను, ఆగస్టు 11వ తేదీన విజయవాడలో జరిగే ర్యాలీ-బహిరంగ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ మాట్లాడుతూ సిపిఎస్ రాష్ట్రంలో అమలైన సెప్టెంబర్ 1వ తేదీన మాస్ క్యాజువల్ సెలవుపెట్టి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు జాతా రూట్ మ్యాప్‌ను, కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శి మరియు జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ ఎస్.వీరబాబు రిపోర్టును ప్రవేశపెట్టారు. జిల్లా విస్తృత సమావేశంలో జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, ఎన్.విశ్వనాధ్, యం.ఆర్.సి.మోహన్, టి.జి. వాషింగ్టన్, చలపతి, నగేష్, ఆర్.వి.రమణమూర్తి, యస్.నాగేశ్వర రావు, కె.వి.ప్రసాద్‌బాబు, సిహెచ్.వి.రమణ, ఐ.ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు, జె.సత్యనారాయణ, వి.వి. నరసారెడ్డి, జె.రూపస్‌రావు, ఇ.శ్రీమణి, ఎన్.వి.రత్నకుమారి పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండల / పట్టణ / నగర శాఖల బాధ్యులతో పాటు సిపిఎస్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**30 నుంచి క్విట్ సిపిఎస్ జాతా**

**ఏలూరు :** ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి ప్రారంభం కానున్న క్విట్ సిపిఎస్ జాతాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర కో-చైర్మన్ పి.పాండురంగ వరప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పిలుపునిచ్చారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి అధ్యక్షతన యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జులై 26న ఫ్యాప్టో జిల్లా సమావేశం నిర్వహించారు. పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ ఈ నెల 30న రాష్ట్రంలోని శ్రీకాకుళం, చిత్తూరు, అనంతపురం జిల్లాలల నుండి జాతాలు ప్రారంభమై ఆగస్టు 10 వరకు ప్రచారం చేస్తాయని తెలిపారు. ఆగస్టు 11న విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ, సెప్టెంబర్ 1న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.



షేక్ సాబ్జీ మాట్లాడుతూ పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములేనని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు కోసం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించని పక్షంలో వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని రద్దు చేయకపోతే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రానికి భంగపాటు తప్పదన్నారు. సెప్టెంబర్‌లో చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్ల డించారు. సమావేశంలో టి.గిరిరాజు, ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి బిఏ సాల్మన్‌రాజు, జిల్లా సహచైర్మన్ జి.కృష్ణన్ర, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.నరహరి, పి.జయకర్, ఆర్‌వివిఎం శ్రీనివాస్ జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**క్విట్ సిపిఎస్ జాతాలను జయప్రదం చేయండి**



**భీమవరం :** ఉద్యోగుల పాలిట ఉరితాడుగా ఉన్నట్టువంటి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో ఫ్యాప్టో ఆధ్వర్యంలో "క్విట్ సిపిఎస్" జాతాలు మూడు ప్రాంతాల నుండి బయలుదేరు తున్నాయి. శ్రీకాకుళం నుండి వచ్చే జాతా మన జిల్లాకు ఆగస్టు 7,10 తేదీలలో వస్తున్న సందర్భంగా ఫ్యాప్టో డివిజన్ స్థాయి జాతా సన్నాహక సమావేశం జులై 28న యుటియఫ్ డివిజన్ కార్యాలయం లో డివిజన్ కన్వీనర్ సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.గోపీమూర్తి, కార్యవర్గ సభ్యులు ఎన్.శ్రీనివాసరావు, సిహెచ్.మోహన్‌బాబు తదితరులు "క్విట్ సిపిఎస్" పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామ రాజు, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, ఎం.ఐ.విజయ కుమార్, యుటియఫ్-సిపిఎస్ డివిజన్ కన్వీనర్ టి.సురేష్, మండల కన్వీనర్లు ఎం.ఎం.పాషా, జి.సుకుమార్ మరియు నాయకులు జి. అబ్రహాం, ఐ.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వరరావు, పి.వి.సత్య నారాయణ రాజు, కె.వామనమూర్తి, ఆర్.రాజేశ్వరశర్మ, ఎ.సురేష్ కుమార్, టి.నాగేశ్వర రావు, ఎస్.ఎస్.మధుసూదనరావు, రుబాన్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

## క్విట్ సిపిఎస్ రాష్ట్ర జాతాలను విజయవంతం చేయండి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంస్కరణల్లో భాగంగా అమలు చేస్తున్న సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్దరించాలనే ప్రధాన డిమాండ్‌తో జులై 30 నుండి రాష్ట్ర వ్యాపితంగా క్విట్ సిపిఎస్ రాష్ట్ర జాతాలను ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ పి.బాబురెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా యుటియఫ్ కార్యాలయంలో జాతా విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 1,86,000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్‌లో వున్నారని దీని రద్దు కోసం కేంద్రం, రాష్ట్రం ఒకరిమీద మరొకరు నెట్టుకుంటూ కాల యాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే అనేక ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కార్పొరేట్‌లకు లాభం చేకూర్చే ఈ సిపిఎస్ రద్దు చేయకుంటే ఉద్యమం ద్వారా సమరశీల పోరాటాలకు పిలుపు ఇస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫ్యాప్టో రాష్ట్ర కో-చైర్మన్ పి.పాండురంగవరప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల నుండి మూడు జాతాలు రాష్ట్రం అన్ని ప్రాంతాలను కలుపుతూ ఆగస్టు 11న విజయవాడలో భారీ బహిరంగసభ, ర్యాలీతో జాతా నడుస్తుందని తెలిపారు.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఆగస్టు 7,8,9 మూడు రోజులు గుంటూరు జిల్లాలో జాతా నిర్వహిస్తున్నామని దీని విజయవంతంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాస్ మాట్లాడుతూ జాతాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.బసవ లింగారావు, ఏ.బి.కుటుంబరెడ్డి, పి.సాంబయ్య, కె.నాగమల్లేశ్వరరావు, రామచంద్రయ్య, చాంద్‌బాషా, ఎం.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మాచర్ల :**



మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాల యుటియఫ్ ప్రాంతీయ సమావేశం మాచర్లలో జులై 22న పి.రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1,86,000 వేలమందికి ఉద్యోగ భద్రత లేని సిపిఎస్ రద్దుకై జులై 30న శ్రీకాకుళం, అనంతపురం, చిత్తూరు నుండి ప్రత్యేక వాహనాల్లో జాతాలు ప్రారంభమై 12 రోజులు అన్ని జిల్లాల్లో ర్యాలీలు, సభలు నిర్వహిస్తూ ఆగస్టు 10 నాటికి విజయవాడ చేరుకుంటుంది. ఆగస్టు 11న విజయవాడలో భారీ ర్యాలీ-బహిరంగ సభ జరుగుతుంది. ఈ సిపిఎస్ జాతాలను ఉపాధ్యాయులు, ఉద్యో గులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.విజయసారధి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రమోషన్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరము పోరాడే సంఘం యుటియఫ్ అని జిల్లా కార్యదర్శి ఎస్‌కె గాలిబ్‌సాహెబ్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.వి.ఎస్.నాగరాజు, విందు, జెవిబి నాయక్, ఏ.నాసర్‌రెడ్డి, కె.కేశవరెడ్డి, కోటేశ్వరరావు, ఎస్‌కె ఖాదర్‌వలి, మహిళా సహాధ్యక్షురాలు ఎస్.కె. ఆయెషా సుల్తానా, శ్రీనివాసరావు, మల్లిఖార్జునరెడ్డి, రమేష్‌నాయుడు, ఎం.మారుతీ రావు, యు.వెంకటేశ్వర్లు, జి.కిరీటిరెడ్డి, శేఖర్‌బాబు, బి.యాజ్‌బాషా తదితరులు హాజరైనారు.

## క్విట్ సిపిఎస్ జాతాలను జయప్రదం చేయండి



**తుళ్ళూరు :** సిపిఎస్ జాతాలను జయప్రదం చేయాలని తుళ్ళూరు మండలంలోని ఉన్నత పాఠశాలలో మండల యుటియఫ్ శాఖ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ కె.రవీచంద్రశేఖర్ మాట్లాడుతూ ఆగస్టు 7,8,9 తేదీలలో గుంటూరు జిల్లాలో జాతాలను జయప్రదం చేయాలని, ఆగస్టు 11వ తేదీన విజయవాడలో ర్యాలీ-బహిరంగ సభలకు హాజరయి సిపిఎస్ రద్దులో ఉపాధ్యాయులందరు భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం క్విట్ సిపిఎస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యుటియఫ్ సిపిఎస్ కమిటీ కన్వీనర్ బి.రాజు, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎ.శ్రీనివాస రావు, షేక్‌బాజి, ఎ.శివరామకృష్ణ, ఆర్.జగదీష్‌కుమార్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఎస్ అంతే లక్ష్యం

**మంగళగిరి :** సిపిఎస్ అంతమే లక్ష్యంగా సిపిఎస్ రద్దు ఏకైక డిమాండ్‌గా ఫ్యాప్టో తలపెట్టిన జాతాలను ఆదరిస్తూ ఆగస్టు 11వ తేదీన విజయవాడలో జరిగే ర్యాలీ-బహిరంగ సభలను జయప్రదం చేయాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జులై 28న పెన్షనర్స్ హోంనందు జరిగిన ఫ్యాప్టో సమావేశానికి హాజరైన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు, కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, ప్రజల సంక్షేమాన్ని విడనాడాయన్నారు. ఉపాధ్యాయులు ప్రజల మద్దతుతో క్విట్ సిపిఎస్ నినాదంతో కదలాలన్నారు.



సమావేశానికి అధ్యక్షత వహించిన డివిజన్ కన్వీనర్ కె.రవి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆగస్టు 8వ తేదీన సిపిఎస్ జాతా మంగళ గిరికి వచ్చు సందర్భంలో కాగడాల ర్యాలీతో ఆహ్వానం పలకాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా సిపిఎస్ సభ్యులు కిషోర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ-బహిరంగ సభల పోస్టరును ఆవిష్కరించారు.

**ప్రకాశం జిల్లా**

**సీపీఎస్‌ను రద్దు చేయకుంటే గుణపాఠం చెబుతాం**

**ఒంగోలు టౌన్:** రాష్ట్రంలోని లక్షా 86వేల మంది ఉద్యోగుల కోసం పనిచేస్తావా? షేర్ మార్కెట్ కోసం పనిచేస్తావా? ఈ విషయమై వెంటనే తేల్చాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) చైర్మన్ పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగుల జీవితాలను షేర్ మార్కెట్‌లో పెట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగుల ప్రయోజనాల కంటే షేర్ మార్కెటే ముఖ్యమనుకుంటే సీపీఎస్ ఉద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జులై 24న ఒంగోలు వచ్చిన సందర్భంగా స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంస్కరణలో భాగంగా అమలుచేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో ఉద్యోగులు ఉద్యమిస్తున్నా పాలకులకు చీమకుట్టినట్లు లేదని విమర్శించారు. సీపీఎస్ విధానం వల్ల రాష్ట్రంలోని లక్షా 86వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసిన తరువాత నష్టపోతారన్నారు. 2003 డిసెంబర్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేసిందన్నారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వామపక్షాలు పార్లమెంట్‌లో, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు బయట అడ్డుకోవడంతో పదేళ్లపాటు సీపీఎస్ బిల్లు ఆగిపోయిందన్నారు. 2013లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ కలిసి పీఎఫ్ఆర్‌డీఏ బిల్లు తీసుకువచ్చి దేశంలోని కోట్లాది మంది ఉద్యోగుల జీవితాలకు భద్రత లేకుండా చేశాయని ధ్వజమెత్తారు.

**రూ. 700కోట్లు మిగులుతాయి**

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉందంటూ పదేపదే చెబుతున్న చంద్రబాబు సీపీఎస్ వల్ల 700 కోట్ల రూపాయలు షేర్ మార్కెట్‌లో ఎందుకు చెల్లించాలని బాబురెడ్డి ప్రశ్నించారు. వచ్చే ఏడాది రూ.1000కోట్లు, ఆ తర్వాత 1500కోట్లు, ఇలా 2000కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. పీఎఫ్ఆర్‌డీఏతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం కేంద్రంతో కొట్లాడేందుకు సిద్ధపడాలన్నారు. సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తూ ప్రభుత్వం తీర్మానం చేయాలన్నారు. సీపీఎస్ రద్దుకు కొన్ని పార్టీలు హామీలు ఇస్తున్నాయని, అది ఆచరణాత్మక హామీ అయితే అసెంబ్లీలో, పార్లమెంటులో సీపీఎస్ రద్దుకు బిల్లును ప్రతిపాదించాలని సూచించారు.

**క్విట్ సీపీఎస్‌తో జాతాలు**

సీపీఎస్ విధానాన్ని అమలు చేసుకునే, రద్దు చేసుకునే వెసులుబాటు కేంద్రం కల్పించిన నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు క్విట్ సీపీఎస్ నినాదంతో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జాతాలు నిర్వహించ నున్నట్లు బాబురెడ్డి వెల్లడించారు. ఈనెల 30 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు శ్రీకాకుళం, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జాతాలు ప్రారంభం అవుతాయన్నారు. సీపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగల జీవితాల్లో చీకటి రోజు నింపిన సెప్టెంబర్ 1వ తేదీ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయు లంతా మాస్ క్యాజువల్ లీవ్‌లు పెట్టి అన్ని కలెక్టరేట్లను ముట్టడిం చాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**నెల్లూరు జిల్లా**

**ఫ్యాప్టో జాతా విజయవంతం చేయాలి**



క్విట్ సిపిఎస్ జాతా ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సమావేశం జులై 23న జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎన్.నవకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఫ్యాప్టో బాధ్యులు ఎన్.రమణయ్య, కె. వెంకటేశ్వరరావు, పి.ఆదినారాయణ, సెక్రటరీ జనరల్ సిహెచ్. శివరామిరెడ్డి, కో-చైర్మన్లు, డిప్యూటి జనరల్స్, కార్యవర్గ సభ్యులైన వి.ఉదయభాస్కర్, సిహెచ్.రమేష్, జాన్ ప్రభాకర్, వై.చెంచు రామయ్య, ఎన్.శ్రీనివాసులు, సుదర్శన్, ఎస్.కె.రియాజ్ తదితరులు పాల్గొన్నారు. క్విట్ సిపిఎస్ జాతాను జిల్లాలో జయప్రదం చేయాలని తీర్మానించారు.


**చిత్తూరు జిల్లా**

**క్విట్ సిపిఎస్ జాతాను జయప్రదం చేయాలి**

నూతన పెన్షన్ విధానం రద్దు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ నున్న క్విట్ సిపిఎస్ జాతా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర కో-చైర్మన్ గాజుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. చిత్తూరులో ఫ్యాప్టో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల జీవన భద్రతకు ప్రశ్నార్థకం చేస్తున్న సిపిఎస్ రద్దుకోసం రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. చిత్తూరు, అనంతపురం, శ్రీకాకుళం నుంచి జాతా ప్రారంభ మవుతాయన్నారు. ఈ నెల 31న కుప్పంలో ప్రారంభమయ్యే యాత్రకు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆగస్టు 11న యాత్ర ముగింపు సందర్భంగా భారీ ర్యాలీ-బహి రంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సహదేవనాయుడు, నాయకులు జి.వి.రమణ, చెంగల్రాయమందడి, చంద్రశేఖర్ నాయుడు, మునాఫ్, సమీర్, గంటామోహన్, రమేష్, పురుషోత్తం, మావుళ్లయ్య, శేఖర్, రఘుపతి, బాషా, అఫ్జల్, బాలచంద్రారెడ్డి, మధుసూదన రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**ఫ్యాప్టో జాతాను జయప్రదం చేయండి**



**రామచంద్రాపురం :** సిపిఎస్ రద్దుకు ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్ట నున్న జాతాను జయప్రదం చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు

కె.ముత్యాలరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం రద్దుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలన్నారు. పెన్షన్ భిక్ష కాదు, ఉద్యోగి హక్కన్నారు. ఇందుకోసం ఈ నెల 30 నుంచి ఆగస్టు 10వ తేదీవరకు 13 జిల్లాల్లో జాతాలు జరుగుతుందని తెలిపారు.

ఆగస్టు 11న విజయవాడలో వేలాదిమందితో మహాప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా నాయకులు దండు రామచంద్రయ్య, రుక్మాంగద, వాసు, వాసుదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

**జాతాను విజయవంతం చేయండి**

**రామకుప్పం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంస్కరణల్లో భాగంగా అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలనే డిమాండ్‌తో నిర్వహిస్తున్న క్విట్ సిపిఎస్ జాతాను విజయవంతం చేయాలని సిపిఎస్ జిల్లా కన్వీనర్ టి.రఘుపతిరెడ్డి కోరారు. ఈ నెల 31న కుప్పంలో ప్రారంభ మయ్యే కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లాస్థాయి ఫ్యాప్టో నాయకులు హాజరవు తారన్నారు. పాత పెన్షన్‌ను పునరుద్దరిస్తూ మంత్రివర్గ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేయకపోతే ఉద్యోగుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

కార్యక్రమంలో పాల్‌దేవ్, బాబు, రామ్మూర్తి, రాజేంద్ర, షకీరా, అంజప్ప, సురేష్, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

**పోస్టర్ల ఆవిష్కరణ**

**శాంతిపురం:** సిపిఎస్ విధానం రద్దు కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే క్విట్ సిపిఎస్ జాతా పోస్టర్లను ఉపాధ్యాయ నాయకులు ఆవిష్కరించారు. ఆర్థిక సంస్కరణల పేరుతో సిపిఎస్ విధానం తెచ్చి ఉద్యోగులకు సామాజిక భద్రత లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతాకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ల ఆవిష్కరణలో కృష్ణయ్య, రాధాకృష్ణ, చంద్రశేఖర్ నాయుడు, మహేశ్వరరావులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**సిపిఎస్ రద్దుకై పోరుయాత్ర**



కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసేవరకు ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని అందులో భాగంగా సిపిఎస్ రద్దుకై పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ రఘురామిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార జాతాను జయప్రదం చేయడానికి ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ 2013 సెప్టెంబర్ మాసంలో అధికార ప్రతిపక్షం కుమ్మక్కై పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని ఆమోదించి దేశంలో కోట్లాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులను సిపిఎస్ పరిధిలోనికి తెచ్చారన్నారు. మన రాష్ట్రంలో 1,86,000 మంది ఉద్యోగులు పెన్షన్ భద్రతను కోల్పోయారన్నారు. తమ జీవిత భద్రతను దెబ్బతీసే సిపిఎస్‌ను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమిస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు.

ఈ నేపథ్యంలో సిపిఎస్ రద్దు కొరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టడంలో ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని ఆ మేరకు జులై 30 నుండి ఆగస్టు 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా క్విట్ సిపిఎస్ జాతాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 11వ తేదీన విజయవాడలో భారీ ర్యాలీ–బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద పికెటింగ్‌లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సుబ్రమణ్యంరాజు, సెక్రటరీ జనరల్ ఎం. విజయ్‌కుమార్ మాట్లాడుతూ క్విట్ సిపిఎస్ జాతా జిల్లాలో ఆగస్టు 2,3 తేదీలలో నిర్వహిస్తున్నామని, పులివెందులలో ప్రారంభమై జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో జాతాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బి.లక్ష్మిరాజ, ఎం.రఘునాథ్ రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బా రెడ్డి, నిత్య ప్రభాకర్, సి.వి.ప్రసాద్, సుబ్బరాజు, నరసింహారెడ్డి, గురవయ్య, మహేష్‌బాబు, శ్రీనివాసులురెడ్డి, మణికుమార్, ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

**జాతాను జయప్రదం చేయండి**

**ఎర్రముక్కపల్లె :** ఫ్యాప్టో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలో క్విట్ సిపిఎస్ జాతాను జయప్రదం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ వై.సుబ్రమణ్యంరాజు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంస్కరణలలో భాగంగా అమలు చేస్తున్న సిపిఎస్ పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. జులై 27న ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోస్టరు విడుదల చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్ ఎం.విజయకుమార్, ఆర్థిక కార్యదర్శి గురవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎస్ విధానంలో ఉన్న అనేక కుటుంబాలు వీధినపడే అవకాశం ఉందన్నారు. సిపిఎస్ జాతాను ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటు సిపిఎస్ మిత్రులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు జివి నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, శివారెడ్డి, లక్ష్మిరాజ, బాలంగిరెడ్డి, సురేష్‌బాబు, ఇలియాస్‌భాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

**సిపిఎస్‌ను రద్దు చేయకపోతే గుణపాఠం తప్పదు**

**బద్వేలు :** ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవిత భద్రతను కాలరాసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దు చేయకపోతే పాలక వర్గాలకు గుణపాఠవం తప్పదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా సెక్రటరీ జనరల్ మాదన విజయకుమార్ హెచ్చరించారు. జులై 25న ఎమ్మార్సీ కేంద్రంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు సునీల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన క్విట్ సిపిఎస్ ప్రచార జాతా సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంస్కరణలలో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నా పాలకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారన్నారు.

సిపిఎస్ రద్దుకు కొన్ని రాజకీయ పార్టీలు హామీలు ఇస్తున్నాయని అవి ఆచరణాత్మక హామీ అయితే అసెంబ్లీలో, పార్లమెంట్‌లో సిపిఎస్ బిల్లు రద్దుకు బిల్లును ప్రతిపాదించాలని అయిన కోరారు. ఫ్యాప్టో జిల్లా డిప్యూటి చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, రమేష్‌లు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేసుకునే లేదా రద్దు చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించినందున రాష్ట్రంలో సిపిఎస్ రద్దుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా జాతాను చేపట్టి సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని బద్వేలుకు ఆగస్టు 3న జీపుజాతా బద్వేలుకు చేరుకుంటుందని, సెప్టెంబర్ 1న ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయులంతా మాస్ క్యాజువల్ లీవు పెట్టి కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు రాజారెడ్డి, రామచంద్రారెడ్డి, శశిధర్‌కుమార్, చంద్రశేఖర్, పద్మనాభరావు, థామస్, తిరుపాల్ రెడ్డి, క్రిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

**క్విట్ సిపిఎస్ - ర్యాలీ - బహిరంగ సభ జయప్రదం చేయండి**



ఆగస్టు 2వ తేదీ కడపలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే క్విట్ సిపిఎస్ ర్యాలీ-బహిరంగసభను జయప్రదం చేసేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఆగస్టు 1న జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. ఉద్యోగులను ముసలి వయసులో మనశాంతి లేకుండా చేసిన వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వాలు ఒకరిమీద ఒకరు నిందలు వేసుకుంటున్నారు. అందుకే మేము ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేయాలని సదుద్దేశం ఉంటే శాసనసభలో సిపిఎస్ రద్దు నిర్ణయం చేసి కేంద్రానికి పంపాలన్నారు. లేనిచలో ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యా యుల సంక్షేమం కోరుకుంటే సిపిఎస్‌ను రద్దు తీర్మానాన్ని ప్రతిపాదించి కేంద్రానికి తెలియజేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం ఆగస్టు 10వ తేదీ వరకు జరిగి, ఆగస్టు 11న విజయవాడలో బహిరంగసభ నిర్వహిస్తామన్నారు.

అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 1న మాస్ క్యాజువల్ లీవు పెట్టి కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఆ తరువాత నిరాహారదీక్షలు చేస్తామన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బ రాజు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్‌బాబు, యుటియఫ్ సిపిఎస్ ఉపాధ్యాయుల జిల్లా కన్వీనర్ తుపాకుల మురళీ, కో-కన్వీనర్ బి.నాగేశ్వరరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి సి.వి. రమణ, ఏ.వీరనారాయణ, ఎం.దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**క్విట్ సిపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ**



ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే క్విట్ సిపిఎస్ పోస్టర్లను యుటియఫ్ కర్నూలు జిల్లా కమిటీ జులై 29న ఆవిష్కరణ చేయడం జరిగింది. కర్నూలులోని స్థానిక యుటియఫ్ భవనంలో జరిగిన యుటియఫ్ సిపిఎస్ సబ్‌కమిటీ సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జులై 30 నుండి ఆగస్టు 10 వరకు జరిగే జాతాను జయప్రదం చేయాల్సిందిగా కోరారు. సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, యుటియఫ్ జిల్లా సిపిఎస్ కన్వీనర్ వీరభద్రయ్య, కో-కన్వీనర్ చిన్నపరెడ్డి, రఫిక్, యుటియఫ్ ప్యాపిలి మండల సిపిఎస్ కన్వీనర్ నరసింహారెడ్డి హాజరయ్యారు.

**డోన్ పట్టణం :** కర్నూలు జిల్లా డోను పట్టణంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకై నిర్వహించబోయే క్విట్ సిపిఎస్ జాతా సన్నాహక కార్యక్రమం డోను పాత పేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు ముఖ్య అతిథిగా హాజరయ్య ప్రసంగించారు. జులై 30 నుండి ఆగస్టు 10 వరకు జరిగే జాతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కర్నూలు జిల్లాలో ఈ కార్యక్రమం 3 రోజులపాటు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, సహాధ్యక్షులు మాణిక్యం శెట్టి, ఎన్ఎస్ బాబు, ప్యాపిలి యుటియఫ్ అధ్యక్షులు రఘు, ఎస్‌టియు నాయకులు పాల్గొన్నారు.

**జాతా జయప్రదానికి పిలుపు**




రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న నిర్వహించతలపెట్టిన క్విట్ సిపిఎస్ జాతాను జిల్లాలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు విజయవంతం చేయాలని ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, జిల్లా చైర్మన్ హెచ్.తిమ్మన్న పిలుపునిచ్చారు. నగరంలోని కేకే భవనంలో ఫ్యాప్టో సన్నాహక సమావేశాన్ని జులై 24న నిర్వహించారు. క్విట్ సిపిఎస్ జాతా పోస్టరును విడుదల చేసిన అనంతరం హృదయరాజు మాట్లాడారు. తాలూకా కేంద్రాల్లో పెద్దఎత్తున నిర్వహించాలని కోరారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రావు, ఫ్యాప్టో సంఘాల నాయకులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**ఆగస్టు 4 నుంచి సిపిఎస్ జాతా పర్యటన**

**కోడుమూరు :** ఆగస్టు 4 నుంచి జిల్లాలో క్విట్ సిపిఎస్ జాతా పర్యటించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు తెలిపారు. జులై 26న కోడుమూరులో సంబంధించిన గోడ ప్రతులు విడుదల చేశారు. ఆగస్టు 4,5,6 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు నిర్వహిస్తూ 11న విజయవాడలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు టి.కె.జనార్ధన్, బి.వేణు గోపాల్, నాయకులు నీలకంఠ, అలీఖాన్, ఉషాకిరణ్, వెంకటేశ్వ రమ్మ, బ్రహ్మం, రాజమ్మ, లీలకుమారి, సరస్వతి, రవి, శ్రీనివాసులు, శాంతమూర్తి, కిశోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. సిసిఇ మార్కుల నమోదుపై సూచనలు
   **ఆర్‌సి నం.251/బి/ఎస్‌సిఇఆర్‌టి/2018 సిఎస్‌ఇ;తేది.1.08.2018**
2. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు అంత్యక్రియల ఖర్చులు
   **జిఓ ఎంఎస్ నం.119 ఆర్థిక; తేది.01.08.2018**
3. రిగ్రూపింగ్ స్కేళ్ళకన్న ముదు చేరిన వారి వేతనం వారి జూనియర్ల వేతనంతో స్టెప్‌అప్ చేయుట
   **మెమో నం.278938/సర్వీస్-1/ఏ1/2016 విద్య; తేది.31.07.2018**
4. గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం
   **జిఓ ఎంఎస్ నం90 పంచాయితీరాజ్; తేది.01.08.2018**
5. జిల్లా పాఠశాల క్రీడా కార్యదర్శుల నియామకాలకు మార్గదర్శకాలు
   **ఆర్‌సి నం.4/పిఎస్-1/2018 సిఎస్‌ఇ; తేది.24.07.2018**
6. మధ్యాహ్న భోజనంలో వారానికి 5 గుడ్లు
   **ఆర్‌సి నం.51/ఎండిఎం/2018 సిఎస్‌ఇ; తేది.25.07.2018**
7. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
   **జిఓ ఆర్‌టి నం.215 ఇంటర్ విద్య; తేది.25.07.2018**
8. బ్యాంక్ ఖాతాల వివరాలు సిఎఫ్ఎంఎస్‌లో నమోదు చేయాలి
   **జిఓ నం.112 ఆర్థిక; తేది.24.07.2018**
9. ఏపిజిఎల్ఐ పాలసీదారులకు బోనస్ ప్రకటన
   **జిఓ ఎంఎస్ నం.110 ఆర్థిక; తేది.21.07.2018**
10. జులై రెండవ శనివారం మాత్రమే పనిదినం
    **మెమో నం. ఇఎస్ఇ01-12022/41/2018 విద్య; తేది.13.07.2018**
11. జిల్లాస్థాయిలో మూడు నెలలకొకసారి ఉపాధ్యాయ సంఘాలతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలి
    **ఆర్‌సి నం.30/ఎ&ఐ/2016 సిఎస్‌ఇ; తేది.18.07.2018**
12. ఆనందలహరి కార్యక్రమ నిర్వహణపై మార్గదర్శకాలు
    **ఆర్‌సి నం.11/సి/ఎస్‌ఇఆర్‌టి/2016 సిఎస్‌ఇ; తేది.17.07.2018**
13. మెడికల్ రీయింబర్స్‌మెంట్ 31.12.2018 వరకు పొడిగింపు
    **జిఓ నం.291 మెడికల్ & హెల్త్; తేది.12.07.2018**
14. అప్‌గ్రేడెడ్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం
    **ఆర్‌సి నం.64/ఎమ్‌సి/2017 సిఎస్‌ఇ; తేది.09.07.2018**
15. ఇన్‌చార్జీ ఎంఇఓలుగా ప్రధానోపాధ్యాయులు
    **ఆర్‌సి నం.999/ఇఎస్‌టిటి-2-1/2014 సిఎస్‌ఇ; తేది.03.08.2018**
16. ఎస్‌టి టీచర్ల అన్‌ట్రైన్డ్ సర్వీస్ మొత్తానికి నోషనల్ ఇంక్రిమెంట్లు
    **ఆర్‌సి నం.2096/ఇఎస్‌టిటి-III/2016 సిఎస్‌ఇ; తేది.01.08.2018**

## మోడల్ స్కూల్స్‌ని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి

### ధర్నాలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు



మోడల్ స్కూల్స్‌ని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనికి తీసుకొని ఎమ్మెల్సీల కమిటీ సిఫార్సులను అమలు చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ అధ్యక్షతన మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా జరిగింది. ఈ ధర్నాకి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 5 సం॥ల నుండి గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించకుండా చిన్నచూపు చూస్తోందని, ఇప్పటికి సర్వీస్‌రూల్స్ విడుదల చేయలేదని ఎమ్మెల్సీల కమిటీ వేసి 6 నెలలు అవుతున్న కమిటీ సిఫార్సుల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్య వహిస్తుందని, పిఆర్‌సి బకాయిలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినా ఇప్పటికూడా పిఆర్‌సి బకాయిలు చెల్లించలేదని అన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్స్ హెల్త్‌కార్డులు, పెన్షన్ విధానం అమలు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని, రెండవ ఫేజ్‌లో చేరిన ఉపాధ్యాయుల పిఆర్‌సి ఫిట్‌మెంట్‌లో తేడాను సరిచేయాలని, పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు సరఫరా చేయాలని, యూనిఫాం పంపిణీ చేయాలని, డిమాండ్స్‌ల పరిష్కారంలో యుటియఫ్ అండగా ఉంటుందని తెలిపారు.


ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, హిందీ పిజిటి పోస్టు కేటాయించాలని, ప్రమోషన్ల లిస్టు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసుబాబు మాట్లాడుతూ పదవీ విరమణ వయస్సును 58 సం॥ల నుండి 60 సం॥కి పెంచాలని, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని, ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వివిధ జిల్లాల నుండి దాదాపు 600మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సమావేశాలు



కృష్ణాలో


గుంటూరులో



కడపలో


విశాఖలో



నెల్లూరులో


తెనాలి ప్రాంతీయ సమావేశంలో ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు

# సిపిఎస్ సన్నాహక సమావేశాలు


కాకినాడలో



గుంటూరులో


ఏలూరులో



కర్నూలులో


కృష్ణాలో



విశాఖలో


మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు


శ్రీ కె.ఏడుకొండలు, మాజీ రాష్ట్ర కౌన్సిలర్, రాయవరం (మం) తూర్పుగోదావరి జిల్లా, పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం


శ్రీ జి.సుబ్రమణ్యం, ఎల్‌ఎఫ్ఎల్ హెచ్‌ఎం, ఎంపిపిఎస్ బండివారిపాలెం సంతమాగులూరు (మం), ప్రకాశం జిల్లా వారి రిటైర్మెంట్ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ. 2000/- విరాళం

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 07/08/2018 Dt. of Posting 11,12/08/2018 No.of Pages : 36 Lience No. D/VJ/159/2018-20

























To

______________________________

______________________________

______________________________

______________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao